


# విజయభాను

44th వార్షికోత్సవం విజయభాను

విశాఖపట్నం, మంగళవారం 13-10-2020 VIJAYABHANU DAILY ⋆ VISAKHAPATNAM సంపుటి : 44 సంచిక : 30 పేజీలు : 8 వెల : 1 రూపాయి

### పగటిపూటే 9 గంటల పాటు

# నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలి

## ఉచిత విద్యుత్‌పై సీఎం జగన్ సమీక్ష



తాడేపల్లి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యుత్ శాఖ, వైఎస్సార్ ఉచిత విద్యుత్‌పై సోమవారం సమీక్షించారు. వ్యవసాయానికి పగటిపూటే 9 గంటల పాటు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని అధికారులకు సూచించారు. మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి, గ్రీన్ ఎనర్జీ కార్పొరేషన్ సీఎండీ జి.సాయిప్రసాద్, ఏపీ ట్రాన్స్‌కో సీఎండీ ఎన్.శ్రీకాంత్, ఏపీ జెన్‌కో ఎండీ బి.శ్రీధర్‌తో పాటు, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్ఎస్ రావత్ తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు. సమీక్షా సమావేశంలో సీఎం వైఎస్ జగన్ మాట్లాడుతూ..

**రైతులకు అవగాహన కల్పించాలి:**

వ్యవసాయ మోటర్లకు మీటర్లు అమర్చినంత మాత్రాన రైతులపై ఒక్క రూపాయి కూడా భారం పడబోదన్న విషయాన్ని గట్టిగా ప్రచారం చేయాలి. మీటర్లు ఏర్పాటు చేయడం ద్వారా ప్రతి 15 నిమిషాలకు ఒకసారి విద్యుత్ సరఫరాను తెలుసుకునే వీలు కలుగుతుంది. దీని వల్ల ఎలాంటి అంతరాయం లేకుండా 9 గంటల పాటు విద్యుత్ సరఫరా చేయవచ్చు. ఆ విద్యుత్ బిల్లు మొత్తాన్ని ప్రభుత్వం నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేస్తుంది. ఆ తర్వాత రైతులు అదే నగదును విద్యుత్ బిల్లు కింద డిస్కమ్‌లకు చెల్లిస్తారు. మొత్తం ఈ ప్రక్రియలో రైతులపై ఏ మాత్రం భారం పడదు. వారికి ఇంకా నాణ్యమైన విద్యుత్ అందుతుంది. ఇదే విషయంపై రైతులకు అవగాహన కల్పించాలి. ఆ మేరకు అన్ని గ్రామ సచివాలయాల్లో పోస్టర్లు తప్పనిసరిగా ప్రదర్శించాలి.

నాణ్యమైన విద్యుత్‌ను 9 గంటల పాటు, నిరంతరాయం సరఫరా చేయడం కోసమే మీటర్ల ఏర్పాటు అన్న విషయంపై రైతులకు పూర్తి అవగాహన కల్పించాలి. ఆ ప్రక్రియలో భాగంగా జిల్లా, డివిజన్, మండల, గ్రామ స్థాయి కమిటీలు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. ప్రజలకు, ముఖ్యంగా రైతులకు మెసేజ్ క్లియర్‌గా ఉండాలి. ఎక్కడా అపోహలకు అవకాశం ఇవ్వకూడదు.

**నాణ్యత ఐఎస్ఐ ప్రమాణాలు:**

ట్రాన్స్‌ఫార్మర్లు, మీటర్ల సేకరణ, ఏర్పాటులో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యంఇవ్వాలి. అవసరమైతే కేంద్ర ప్రభుత్వ ఏజెన్సీ (ఈఈఎస్ఎల్)తో మాట్లాడండి. రైతులు ఐఎస్ఐ ప్రమాణాలు కలిగిన మోటర్లు వినియోగించేలా అవగాహన కల్పించాలి. అదే విధంగా కెపాసిటర్లు కూడా ఐఎస్ఐ ప్రమాణాలతో ఉండాలి. ఈ విషయంపై అధికారులు దృష్టి పెట్టాలి.

**శిక్షణనిచ్చాం:**

కాగా, మీటర్ల ఏర్పాటు వల్ల ఎలాంటి భారం పడబోదన్న విషయంపై రైతులకు అవగాహన కల్పించడం కోసం ఇప్పటికే 14,354 లైన్‌మెన్లకు శిక్షణ ఇచ్చినట్లు సమావేశంలో అధికారులు వెల్లడించారు. అన్ని

తరువాయి 2లో..

### ప్రభుత్వ ఉద్యోగులకు

# కేంద్రం పండగ బొనాంజా



దిల్లీ : కరోనా కారణంగా ఆర్థిక వ్యవస్థ కుదేలైన వేళ వినిమయం పెంచి డిమాండ్ కొరత తీర్చేందుకు కేంద్రం ప్రణాళికలు చేపట్టింది. ఇందులో భాగంగానే కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు ప్రత్యేక పథకాలు తీసుకొచ్చింది. పండగ వేళ పలు ప్యాకేజీలు ప్రకటించింది. ప్రయాణ ఓచర్లతో పాటు ప్రతి ఉద్యోగికి పండగ అడ్వాన్స్ ఇవ్వనుంది.

నగదు ఓచర్లు..

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సోమవారం ఈ పథకాలను ప్రకటించారు. ఇందులో ఒకటి ఎల్‌టీసీ(లీవ్ ట్రావెల్ కన్సెషన్) ఓచర్. విహారయాత్రలు లేదా సొంత ఊళ్లకు వెళ్లేందుకు ప్రతి నాలుగేళ్లకొకసారి కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు ప్రభుత్వం ఎల్‌టీసీలు ఇస్తుంది. అయితే ప్రస్తుత పరిస్థితుల్లో ప్రయాణాలు కష్టతరమైన నేపథ్యంలో చాలా మంది ఈ కన్సెషన్‌ను వినియోగించు కోలేకపోయారు. అందుకే ప్రభుత్వం ఈ ఎల్‌టీసీలను నగదు ఓచర్ల రూపంలోకి మార్చింది. వీటిని ఉద్యోగులు 2021 మార్చి 31 వరకు ఉపయోగించుకోవచ్చు.

అయితే లీవ్ ట్రావెల్ కన్సెషన్ కింద ఇచ్చే నగదు ఓచర్లపై కొన్ని పరిమితులు విధించింది. ఉద్యోగులు కేవలం ఆహారేతర వస్తువులు మాత్రమే కొనుక్కోవాలి. అవి కూడా 12శాతం అంతకంటే ఎక్కువ జీఎస్‌టీ అమలయ్యే వస్తువులే అయి ఉండాలి. వీటిని జీఎస్‌టీ నమోదిత అవుట్‌లెట్లలో డిజిటల్ రూపంలో మాత్రమే కొనుగోలు చేయాలి అని ఆర్థిక మంత్రి తెలిపారు.

ప్రభుత్వ రంగ బ్యాంకులు, ఇతర ప్రభుత్వ కంపెనీలు కూడా తమ ఉద్యోగులకు ఈ ప్రయోజనాలను కల్పించొచ్చని చెప్పారు.

పండగ ఖర్చుల కోసం..

ఇక దీంతో పాటు ఉద్యోగులకు పండగ బొనాంజాను కూడా కేంద్రం ప్రకటించింది. పండగ అడ్వాన్స్ కింద ప్రతి ఉద్యోగికి కేంద్రం రూ. 10,000 వడ్డీలేని రుణం ఇవ్వనుంది. ప్రీపెయిడ్ రూపే కార్డుల్లో ఈ నగదు జమ అవుతుంది.

దీన్ని వచ్చే ఏడాది మార్చి 31లోగా వాడుకోవాలి. ఈ అడ్వాన్స్‌ను ఉద్యోగులు 10వాయిదాల్లో తిరిగి చెల్లించాల్సి ఉంటుంది అని నిర్మలా సీతారామన్ వెల్లడించారు.

### 10 సంవత్సరాలు, 60 సంవత్సరాల వయసు పైబడిన వారికి

# దర్శనానికి అనుమతి లేదు

## విజయవాడ కలెక్టర్ ఇంతియాజ్

విజయవాడ : దసరా ఉత్సవాల్లో భాగంగా అన్ని శాఖలతో సమన్వయ సమావేశాలు నిర్వహించా మని విజయవాడ కలెక్టర్ ఇంతియాజ్ తెలిపారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. నవరాత్రులలో ప్రతి రోజు 10 వేల మంది ఆన్‌లైన్ టికెట్ తీసుకున్న భక్తులనే అమ్మవారి దర్శనానికి అనుమతిస్తామని స్పష్టం చేశారు. మూల నక్షత్రం రోజు 13 వేల మంది భక్తులకు దర్శనానికి అనుమతిస్తామని తెలిపారు. 10 సంవత్సరాలు, 60 సంవత్సరాల వయసు పైబడిన వారిని దర్శనానికి అనుమతించబోమన్నారు. మొదటి రోజు ఉదయం 9 గంటల నుంచి రాత్రి 8 గంటలకు వరకు అమ్మవారి దర్శనం ఉంటుందని, మూలనక్షత్రం రోజు ఉదయం 3 నుంచి రాత్రి 9 గంటలకు అమ్మవారి దర్శనానికి అనుమతి ఉంటుందని చెప్పారు. దేవస్థానంలోని అన్ని ప్రదేశాల్లో శానిటైజేషన్ ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. కరోనా నేపథ్యంలో వచ్చే భక్తులు ఎవరికి వారు

తరువాయి 2లో..

### కోస్తాంధ్ర వైపు దూసుకొస్తున్న

# వాయుగుండం

అమరావతి : పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం కొనసాగుతోంది. భారత వాతావరణ విభాగం తెలిపిన వివరాల మేరకు రాబోయే 12 గంటల్లో ఇది తీవ్ర వాయుగుండంగా మారే అవకాశం ఉందని ఏపీ విపత్తు నిర్వహణశాఖ వెల్లడించింది. ఇది పశ్చిమ వాయువ్య దిశగా ప్రయాణిస్తూ గంటకు 7 కిలోమీటర్ల వేగంతో కోస్తాంధ్ర తీరానికి సమీపంలోకి వస్తున్నట్లు తెలిపింది. ప్రస్తుతం ఈ వాయుగుండం పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో విశాఖపట్టణానికి ఆగ్నేయ దిశగా 280 కిలోమీటర్లు, కాకినాడకు తూర్పు ఆగ్నేయ దిశగా 320 కి.మీటర్లు, నర్సాపూర్‌కు తూర్పు ఆగ్నేయ దిశగా 360కి.మీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉన్నట్టు తెలిపింది. పశ్చిమ వాయువ్య దిశగా ప్రయాణించి ఆంధ్రప్రదేశ్‌లోని నర్సాపూర్-విశాఖపట్నం మధ్య కాకినాడకు సమీపంలో

తరువాయి 2లో..

# ఏపీలో భారీగా తగ్గిన కరోనా కేసులు



అమరావతి : ఏపీలో కరోనా కేసులు భారీగా తగ్గాయి. ఒక్కరోజు వ్యవధిలో 61,112 నమూనాలను 3,224 మందికి కొవిడ్ నిర్ధారణ అయింది. నిన్నటితో పోలిస్తే సుమారు 2వేల కేసులు తగ్గాయి. తాజా కేసులతో రాష్ట్రంలో కరోనా సోకిన వారి సంఖ్య 7,58,951కి చేరింది. ఈ మేరకు వైద్యఆరోగ్యశాఖ బులెటిన్ విడుదల చేసింది. 24 గంటల వ్యవధిలో కొవిడ్ చికిత్స పొందుతూ 31 మంది మృతిచెందారు. కృష్ణా, ప్రకాశం జిల్లాల్లో ఐదు మంది చొప్పున, గుంటూరు 4, కడప 4, అనంతపురం 3, తూర్పు గోదావరి 3, చిత్తూరు 2, పశ్చిమగోదావరి 2, కర్నూలు, నెల్లూరు, శ్రీకాకుళం, విశాఖపట్నం జిల్లాల్లో ఒక్కొక్కరు చొప్పున మరణించారు. దీంతో ఇప్పటి వరకు కరోనాతో మృతిచెందిన వారి సంఖ్య 6,256కి చేరింది.

24 గంటల్లో 5,504 మంది కొవిడ్ నుంచి పూర్తిగా కోలుకోగా.. ప్రస్తుతం రాష్ట్రంలో 43,983 యాక్టివ్ కేసులున్నాయి. ఇప్పటివరకు రాష్ట్ర వ్యాప్తంగా 66,30,728 నమూనాలను పరీక్షించారు.

# విద్యాభివృద్ధికి విప్లవాత్మక మార్పులు

## పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు



విశాఖపట్నం : చిన్నారులందరూ చక్కగా చదుకోవాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డి విద్యాభివృద్ధికి విప్లవాత్మక మార్పులు చేపట్టారని పర్యాటక శాఖ మంత్రి వర్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు పేర్కొన్నారు. సోమవారం ఆయన భీమిలీ నియోజకవర్గంలో చంద్రపాలెం లోని జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్ధిని , విద్యార్థులకు జగనన్న విద్యా కానుక కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అమ్మఒడి, నాడు నేడు, గోరుముద్ద, ఇప్పుడు జగనన్న విద్యా కానుక వంటి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టారని అన్నారు. డిసెంబర్ నాటికి నాడు నేడు పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఎన్నో విప్లవాత్మకమైన మార్పులతో నాడు నేడు కార్యక్రమంతో విద్యాలయాలు అభివృద్ధి చేస్తున్నారని, ప్రతి ఒక్కరు విద్యావంతులు అయితే ఆర్థిక పరంగా అభివృధి చెంది కుటంబ పరంగా ప్రతి ఒక్కరు బాగుంటారన్నారు. ఏ ప్రభుత్వాలు చేయని విధంగా సీఎం జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలు ఇప్పుడు చూస్తే ప్రతి ఒక్క తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని అనుకుంటు న్నారని అన్నారు. జగన్మోహన్ రెడ్డి తన సంక్షేమ పాలనతో దేశంలోనే ఒక ప్రత్యేకమైన గుర్తింపు తీసుకువచ్చారని అన్నారు.

ఇప్పటి వరకు దేశంలో ఎక్కడా లేని విధంగా ఒకటి నుండి 10వ తరగతి వరకు విద్యార్థులకు ప్రత్యేక స్కూల్ కిట్‌లు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. పాఠశాలల్లో పిల్లల నమోదును గణనీయంగా పెంచడంతో పాటు, మెరుగైన ఫలితాలు సాధించడమే ధ్యేయం గా ప్రభుత్వం ఈ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని చెప్పారు. రాష్ట్రంలోని అన్ని రకాల ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్ధిని.. విద్యార్థులకు వారి విద్యాభ్యాసానికి అవసరమైన ఏడు రకాల వస్తువులను ఈ కిట్ల రూపంలో అందించామని, పిల్లలను బడిలో చేర్చే సమయంలో ఇబ్బంది పడకూడదని.., పాఠశాలల్లో డ్రాప్ అవుట్‌లను గణనీయంగా తగ్గిస్తూ, బాలల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయడమే లక్ష్యంగా "జగనన్న విద్యా కానుక ను ప్రభుత్వం అమలు చేసింది అన్నారు. దాదాపుగా 43 లక్షల మంది విద్యార్థులకు దాదాపు రూ.650 కోట్ల ఖర్చుతో స్కూల్ కిట్లు పంపిణీ చేశారు. స్కూళ్లు తెరిచే నాటికి పిల్లలు యూనిఫామ్‌లు కుట్టించుకునే విధంగా వారికి ముందుగానే ఈ కిట్లు అందజేస్తున్నారు.

ప్రతి విద్యార్థికి స్కూల్ కిట్‌తో పాటు మూడు మాస్కులు అందించామన్నారు. పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు, యూనిఫారాలు

తరువాయి 2లో..



# విశాఖ జిల్లాలో జర్నలిజం యూనివర్సిటీ ఏర్పాటు చేయండి

- 58 సంవత్సరాలు నిండిన జర్నలిస్టులకు పెన్షన్ స్కీమ్ వర్తింప చేయాలి
- ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనాథ్ రెడ్డి ద్వారా ప్రభుత్వానికి ఏపీయూడబ్ల్యూజే ప్రతినిధుల వినతి



విశాఖపట్నం: మెరుగైన సమాజం కోసం ప్రత్యేకంగా జర్నలిజం యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ విశాఖ ప్రతినిధులు ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు విశాఖలో ఏపీయూడబ్ల్యూజే విశాఖ నగర అధ్యక్షులు రావుల వలస రామచంద్ర రావు ఆధ్వర్యంలో జర్నలిస్టులు ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనాథ్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం ఇచ్చారు ఇప్పుడున్న పరిస్థితిలో సామాజికంగా పటిష్టమైన వ్యవస్థ కొనసాగాలంటే మీడియా విశ్వసనీయత మరింత ఎక్కువగా ఉండాలని ఏపీయూడబ్ల్యూజే ప్రతినిధులు అభిప్రాయపడ్డారు. ఆమేరకు అంతర్జాతీయ ప్రమాణాలతో విశాఖ లో లేదా అరకులో ప్రత్యేకంగా జర్నలిజం యూనివర్సిటీ ఏర్పాటు చేయడానికి ప్రభుత్వానికి ప్రతిపాదన చేయాలని ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనాథ్ రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. అదేసమయంలో జర్నలిస్టులు ఆర్థికంగా స్థితిమంతులు అయ్యేందుకు 58 సంవత్సరాలు దాటిన జర్నలిస్టులకు ఏపీలో పెన్షన్ స్కీమ్ వర్తింపజేయాలని కోరారు. కాగా ఈ అంశంపై ఇప్పటికే సీఎం జగన్ మోహన్ రెడ్డి తో చర్చించినట్టు ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనాథ్ రెడ్డి చెప్పారు. అదే సమయంలో ఇటీవల విశాఖ జిల్లా జర్నలిస్టులకు ప్రెస్ అకాడమీ ద్వారా ప్రత్యేక తరగతులు నిర్వహించినందుకు ఏపీయూడబ్ల్యూజే ప్రతినిధులు ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనాథ్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనాథ్ రెడ్డిని కలిసిన వారిలో ఏపీయూడబ్ల్యూజే నగర అధ్యక్షులు వలస రామచంద్ర ప్రధాన కార్యదర్శి కే చంద్రమోహన్.. సీనియర్ జర్నలిస్ట్ ఎం. నాగరాజు... ఏపీ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు కమలుద్దీన్ మౌలానా... గంటల ప్రసాద్ తదితరులు ఉన్నారు

## నేడు కాశీపురంలో ఉచిత కంటి వైద్య శిబిరం

దేవరాపల్లి : మాడుగుల శాసనసభ్యులు బూడి ముత్యాల నాయుడు సహకారంతో మండలంలోని కాశీపురం గ్రామంలో ఆదివారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తునట్టు నిస్సీ గాస్పల్ వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపకుడు డా "గొర్లె టైటాస్ తెలిపారు. తమ కోరిక మేరకు సమాచార హక్కు ప్రచార ఐక్య వేదిక మండల అధ్యక్షుడు కె.వి రమణ, సిరికి శ్రీనివాస్ వై.ఎస్.ఆర్ .టిఎఫ్. జిల్లా అధ్యక్షులు ఆధ్వర్యంలో శ్రీ రాఘవేంద్ర ఐ హాస్పటల్ డాక్టర్ మురళీ ఉచితంగా కంటి పరీక్షలు చేస్తారన్నారు.

కంటి పరీక్షలు చేయించుకోవడానికి వచ్చేవారు ఆధార్ కార్డు తప్పకుండా తీసుకుని రావలన్నారు . ఈ ఒక్క అవకాశాన్ని కాశీపురం గ్రామ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని టైటస్ కోరారు.

## దివ్యాంగుల పట్ల ప్రేమ, ఆప్యాయతలు చూపించాలి



అచ్యుతాపురం : ప్రతి ఒక్కరు దివ్యాంగుల పట్ల ప్రేమ, ఆప్యాయతలు చూపించాలని లాలంకోడూరు వైసిపి నాయకులు కశిరెడ్డి నర్సింగరావు అన్నారు. సోమవారం ఆయన కుమారుడు పుట్టినరోజు వేడుకలను కొండకర్ల ఆవ సమీపంలో ఉన్న ఇచ్ఛా ఫౌండషన్లో దివ్యాంగ పిల్లల మధ్య జరుపుకున్నారు . కశిరెడ్డి నర్సింగరావు, శ్రావణి దంపతులు కుమారుడు ఆవనిస్ చే కేక్ కట్ చేయించి పిల్లలకు బిస్కట్స్, చాక్లెట్లు పంచిపెట్టారు. అనంతరం ఒక రోజుకు సరిపడ నిత్యవసర సరుకులను ఫౌండషన్ వ్యవస్థాపకులకు అందజేశారు. ఈ కార్య క్రమంలో కుటుంబసభ్యులు, లాలంకోడూరు గ్రామ యువకులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ చేయూత మహిళలకు వరం

### వైసిపి నాయకులు లాలం పైడికొండ



అచ్యుతాపురం : వైఎస్ఆర్ చేయూత పథకం మహిళలకు వరం అని వైసిపి నాయకులు లాలం పైడికొండ అన్నారు . సోమవారం భోగాపురం గ్రామంలో వైఎస్ఆర్ చేయూత పథకం ద్వారా డ్వాక్రా మహిళ రమణమ్మ ఏర్పాటుచేసుకున్న కిరాణా షాప్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా లాలం మాట్లాడుతూ మహిళల అభివృద్ధి కోసం సీఎం జగన్ మోహన్ రెడ్డి వైఎస్ఆర్ చేయూత పథకంను అమలు చేశారన్నారు. ఎమ్మెల్యే యు వి రమణమూర్తి రాజు ఆదేశాలు మేరకు చేయూత పథకం ద్వారా రుణం మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం పద్మావతి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## 28లోగా ఓపెన్ స్కూల్ తరగతులకు దరఖాస్తులు చేసుకోవాలి

కొయ్యూరు : 2020-2021 విద్యా సంవత్సరానికి సంబంధించి ఓపెన్ స్కూల్ సొసైటీ(ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యా పీఠం) ద్వారా నిర్వహించబడుతున్న పదో తరగతి, ఇంటర్మీడియేట్ తరగతుల ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 28వ తేదీలోగా సంబంధించిన పత్రాలతో ప్రధానోపాధ్యాయులను సంప్రదించాలని సూచించారు. మరెన్ని వివరాలకు 6303023909, 9441383169కు సంప్రదించాలని కోరారు.

## మసీదు లో సిసి కెమేరాలు ఏర్పాటు




భీమునిపట్నం: ఎ.పి లో ఉన్న దేవాలయాలలో వరుస సంఘటన ల దృష్ట్యా ప్రభుత్వ ఆదేశాలు మేరకు అన్ని దేవాలయాలలో సిసి కెమేరాలు ఏర్పాటు చేశారు.

ఈ నేపథ్యంలో నే భీమిలి లో జామియా మసీదు లో సి.సి కెమేరాలు ఏర్పాటు చేశారు.

## ఇల్లు కూలిన బాధితులకు నిత్యావసర సరుకులు పంపిణీ



భీమునిపట్నం : ఆదివారం రాత్రి భారీ వర్షంతో ఎగువపేట గ్రామంలో పెంకుటిల్లు కూలిన బాధితులకు పీపుల్ పవర్ సంస్థ సభ్యులు బియ్యం బస్తా, కిరాణా సామాన్లు కూరగాయలు అందజేశారు. ఇందులో పీపుల్ పవర్ సంస్థ సభ్యులు పాల్గొన్నారు..

## స్వతంత్రనగర్ లో దసరా ఉత్సవాలకు శ్రీకారం



మధురవాడ, దసరా నవరాత్రి ఉత్సవాలకు సంభందించిన ఉత్సవరాటను సోమవారం మధురవాడ మహా విశాఖ 7 వ వార్డ్ పరిధి స్వతంత్రనగర్ లో శ్రీ లక్ష్మీదేవి అమ్మవారి ఆలయం ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ఆలయ అధ్యక్షులు వాసుపిల్లి. బండియ్యాదంపతులు, కమిటీ సభ్యుల నేతృత్వంలో నిర్వాహకులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ అధ్యక్షుడు వాసుపిల్లి బండియ్యా మాట్లాడుతూ ఆలయ అర్చకులు పులఖండం.గౌరీశంకర్ పర్యవేక్షణలో దసరా పూజలు ఈ నెల17 నుంచి 25 వరకు దసరా శరన్నవరాత్రి మహోత్సవములను అత్యంత వైభవంగా జరిపించుటకు అన్నీ ఏర్పాట్లు చేస్తున్నామని, ఉత్సవాల్లో అమ్మవారికి ప్రతీ రోజు ఉదయం, సాయంత్రం వేద పండితులతో సహస్ర కుంకుమ పూజలు జరుగుతాయని అలాగే ప్రత్యేక అభిషేకాలు,హోమాలు,అఖండ దీపారాధన కార్యక్రమాలు ఏర్పాటు చేశామని భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని అమ్మవారి కృప కటాక్షాలు పొందాలని కోరారు. ఆలయ అర్చకులు పులఖండం.గౌరీశంకర్ పర్యవేక్షణలో దసరా పూజలు జరుగుతాయని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలోఆలయ కమిటీ సభ్యులు కొత్తల శ్రీనివాస్, దాది గౌరీశంకర్, కూన రమేష్, దిబ్బ శ్రీను, జగన్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు

మొదటి పేజీ తరువాయి

## పగటిపూటే 9 గంటల పాటు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలి

ఫీడర్ల కింద వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్ సరఫరాకు చర్యలు తీసుకుంటు న్నామన్న అధికారులు ఇప్పటికే 97.5 శాతం ఫీడర్లు పూర్తి కాగా, మిగిలినవి కూడా నవంబరు నాటికి పూర్తవుతాయని తెలిపారు.

**సౌర విద్యుత్:**

మరోవైపు 10 వేల మెగావాట్ల సౌర విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు సంబంధించి ఇప్పటికే బిడ్ డాక్యుమెంట్లు సిద్ధమయ్యాయని, జ్యుడీషియల్ ప్రివ్యూ పూర్తి కాగానే టెండర్లు పిలుస్తామని అధికారులు పేర్కొనగా, వీలైనంత త్వరగా ఆ ప్రక్రియ పూర్తి చేసి, ప్రాజెక్టుల పనులు ప్రారంభమయ్యేలా చూడాలని సీఎం శ్రీ వైయస్ జగన్ ఆదేశించారు.

### 10 సంవత్సరాలు, 60 సంవత్సరాల వయసు పైబడిన వారికి దర్శనానికి అనుమతి లేదు

వాటర్ తెచ్చుకుంటే మంచిదని ఆయన భక్తులకు సూచించారు. కనకదుర్గ నగరం 6 ప్రసాదం కౌంటర్లు ఏర్పాటు చేశామని, 450 మంది సిబ్బందిని శానిటైజేషన్‌కు ఉపయోగించినట్లు తెలిపారు. మహమ్మారి దృష్ట్యా నదిలో ఎలాంటి స్నానాలకు అనుమతి లేదని, కేశకండనశాల, అన్నదానం ఉండదు పేర్కొన్నారు. ఈసారి దేవస్థానం తరుపున భవాని మాలవిరమన ఏర్పాట్లు ఉండవని, భవానీలు అయిన సరే ఆన్‌లైన్ టికెట్ ఉంటేనే దర్శనానికి అనుమతిస్తామని చెప్పారు. రోజుకు ఒక లక్ష లడ్డులు ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని, చెప్పుల స్టాండ్‌ను క్లాక్ రూమ్స్ వీఎంసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినట్లు చెప్పారు. దాదాపు 93,000 వేల టికెట్స్‌ను ఆన్‌లైన్‌లో విడుదల చేస్తే ఇప్పటి వరకూ 65 వేల టికెట్లు బుక్ అయ్యాయని కలెక్టర్ వెల్లడించారు.

## కోస్తాంధ్ర వైపు దూసుకొస్తున్న వాయుగుండం

మంగళవారం తెల్లవారుజామున తీరం దాటే అవకాశం ఉందని తెలిపింది.

వాయుగుండం ప్రభావంతో ఉత్తర కోస్తాంధ్ర జిల్లాలు, ఉభయగోదావరి జిల్లాల్లో చాలా చోట్ల భారీ వర్షాలు కురుస్తున్నాయి. కృష్ణా, గుంటూరు, ప్రకాశం జిల్లాల్లోనూ మోస్తరు నుంచి విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. రాగల 24గంటల్లో రాష్ట్ర వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే సూచనలు ఉన్నట్లు వాతావరణ శాఖ తెలిపింది. కొన్ని చోట్ల 20 సెంటీమీటర్ల కంటే ఎక్కువగా వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు.

తీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండండి..

భారీ వర్షాల నేపథ్యంలో ఏపీ ప్రభుత్వం అప్రమత్తమైంది. వాయుగుండం స్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నట్లు విపత్తుల శాఖ కమిషనర్ కన్నబాబు తెలిపారు. ఇప్పటికే జిల్లా యంత్రాంగాన్ని అప్రమత్తం చేసినట్లు చెప్పారు. తీరప్రాంత ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండి, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

అదేవిధంగా సముద్రం అజలడిగా ఉంటుందని.. మత్స్యకారులు వేటకు వెళ్లరాదని కోరారు.

## విద్యాభివృద్ధికి విప్లవాత్మక మార్పులు



(క్లాత్ బూట్లు, సాక్సులు, బెల్టు, బాల బాలికలకు వేర్వేరు రంగుల బ్యాగులు ఆయా తరగతులకు తగ్గట్టుగా అందించామన్నారు.

యూనిఫామ్ కుట్టు కూలీ మూడు జతలకి రూ.120 చొప్పున తల్లుల అకౌంట్‌కే నేరుగా జమ చేస్తారు. స్కూల్ కిట్‌కు సంబంధించిన వస్తువుల నాణ్యతలో ఎక్కడా రాజీ పడలేదని అన్నారు. చదువుకు పేదరికం అడ్డుకాకూడదు విద్యా ప్రమాణాలు పెంచడమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ లక్ష్యమని చెప్పారు. నాడు-నేడు కింద ప్రతి పాఠశాలను అద్భుతంగా తీర్చిదిద్దామని, నాణ్యమైన విద్యను అందించడతో పాటు, పేదరికం అడ్డు కాకూడదని సీఎం జగన్ భావించారని, దేశంలోని ఎన్నో ప్రతిష్టాత్మమైన పథకాలు ప్రేవేశ పెడుతున్నామని తెలిపారు.

## ఉక్కు కార్మికులకు ప్రొడక్షన్ ఇన్సెంటివ్ ను వెంటనే చెల్లించాలి



గాజువాక : విశాఖపట్నం ఉక్కు కర్మాగారం లో పనిచేస్తున్న నాన్ ఎక్జిక్యూటివ్ కార్మికులకు ప్రొడక్షన్ ఇన్సెంటివ్ ను చెల్లించాలని వి ఎస్ ఇ,ఇంటక్ తరపున ఇ. డి. వర్క్స్ కె. వి. విద్యాసాగర్ ని కార్మిక నేతలు కలిసి సోమవారం వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోవిడ్ 19 వలన ఉత్పత్తి తగ్గిందని కార్మికులకు ఏప్రిల్ నెల లో ఇన్సెంటివ్ ఆపేశారని, అప్పటి నుండి నేటి వరకు కార్మికులకు ఇన్సెంటివ్ చెల్లించలేదని తెలిపారు. ప్రస్తుతం ఇంతటి సంక్షోభ పరిస్థితుల్లో కూడా కార్మికులు అహర్నిశలు కష్టపడి, ప్రాణాలకు సైతం లెక్కచేయకుండా ఉత్పత్తిని సాధిస్తున్నారన్నారు. ఇన్సెంటివ్ రాకపోవడం వలన కార్మికులు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని, దాని వలన తీవ్ర నిరాశ చెందుతున్నారని తెలియజేశారు. తక్షణమే నిలిపేసిన ఇన్సెంటివ్ ను ఏప్రిల్ నెల నుండి నేటి వరకు గల ఎరియర్స్ తో సహా చెల్లించాలని కోరారు. ఈ సందర్భంగా ఇ డి వర్క్స్ కె.వి. విద్యాసాగర్ స్పందిస్తూ ఈ విషయం పై మాట్లాడి తగు నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. గంధం వెంకటరావు అధ్యక్షతన, మంత్రి రాజశేఖర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో యూనియన్ నేతలు డి.సంపూర్ణం, నాయక్, పి.వి.రమణ మూర్తి, మంత్రి. గోపి నారాయణ రావు, ఎం. ఎన్ రెడ్డి, మద్ది అప్పలరాజు, వేణు వర్మ, పి. వి. నగేష్, ప్రభాకర్ , కొమ్మోజు. ఉమామహేష్ తదితరులు పాల్గొన్నారు.

## మథర్ ఛారిటబుల్ ట్రస్ట్ కు
# పదివేల రూపాయల విరాళం



సబ్బవరం : మండల కేంద్రం లో ఉన్న మథర్ ఛారిటబుల్ ట్రస్ట్ కు సోమవారం ట్రస్ట్ కార్యాలయంలో గత 7 సంవత్సరాల నుంచి ట్రస్ట్ చేస్తున్న సేవలకు మెచ్చుకొని జోడుగుళ్లకు చెందిన సూరెడ్డి శ్రీరాముల దంపతులు పదివేల విరాళం అందాజేశారు. అనాథ శరణాలయం. నిర్మాణ నిమిత్తం పది వేలు అందజేశారని వారు అన్నారు ట్రస్ట్ చైర్మన్ విరాళం ఇచ్చిన వారిని అభినందించారు.

ఈ కార్యక్రమంలో సి.హెచ్. సూర్యనారాయణ, టి,తారకేశ్వరి, ఎస్.చిట్టమ్మ, ఎల్.లక్ష్మి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అఖిలపక్ష సంఘాలు ఆధ్వర్యంలో కార్మికవాడలో పాదయాత్ర



భీమునిపట్నం : చిట్టివలస జూట్ మిల్లును తెరిపించాలని, చట్టపరంగా కార్మికులకు నష్ట పరిహారం, బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ అఖిల పక్ష సంఘాల ఆధ్వర్యంలో చిట్టివలస సిఐటియు కార్యాలయం వద్ద పాదయాత్రను సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్. నర్సింగరావు ప్రారంభించారు. సి ఐ టి యు కార్యాలయం వద్ద ప్రారంభమైన ఈ పాదయాత్ర , సమీపంలోని కార్మిక వాడలో సాగి తగరపువలస జంక్షన్ కు వచ్చేసరికి పోలీసులు అడ్డుకున్నారు.కోవిడ్ నిబంధనలు కారణం గా ఈ ర్యాలీ ని అడ్డుకున్నట్లు పోలీసులు తెలిపారు. దీంతో పోలీసులకు,రాష్ట్ర అధ్యక్షుడు సి.హెచ్ నర్సింగరావు కు కొంత వాగ్వివాదం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ మేము కోవిడ్ నిబంధనలు ప్రకారం 100మంది లోపే పాదయాత్ర కొనసాగిస్తున్నట్లు తెలిపారు. మంత్రి ప్రొటోకాల్ అని జనాలు తో తిరిగిన పట్టించుకోకుండా ఉన్న పోలీసులు మాపై ఈవిధంగా ప్రవర్తించడం దారుణమనీ చెప్పారు. సి.పిని కలిసి మరలా మేము ఈ పాదయాత్ర కొనసాగించనున్నట్లు తెలిపారు.

చిట్టివలస జూట్ మిల్లును తెరిపించాలి, చట్టపరంగా కార్మికులకు నష్ట పరిహారం, బకాయిలు చెల్లించేవిధంగా కృషి చేస్తామని అన్నారు. ముందుగా ప్రజానాట్యమండలి కళాకారులు డప్పు సముద్రం, శ్రీను, నాగరాజు, రాంబాబు, రామకృష్ణ పోతురాజు తదితరులు ఆలపించిన విప్లవ గేయాలు కార్మికుల లో మరింత ఉత్సాహం నింపగలిగాయి. ఈ పాదయాత్ర లో ప్రధాన కార్యదర్శి జి కోటేశ్వరరావు, కోశాధికారి . వి శ్రీనివాస రావు, ఐద్వా జిల్లా కార్యదర్శి కె.నాగరాణి, సి ఐటియు అధ్యక్షులు ఆర్ ఎస్ ఎన్ మూర్తి, ప్రధాన కార్యదర్శి రవ్వ. నరసింగరావు, ఉపాధ్యక్షులు ఎస్. అప్పలనాయుడు, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్ .సూరిబాబు, టిడిపి కోర్ కమిటీ సభ్యులు కోరాడ రాజబాబు, గంటా నూకరాజు ,తగరపువలస డివిజన్ అధ్యక్షులు తమ్మిన సూరిబాబు,లాకౌట్ బాధిత కార్మిక సంఘం అధ్యక్షులు వి.ఎస్.ఎ నర్సింహరాజు తదితరులు పాల్గొన్నారు.

# మనసున్న మన ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్
## ఎమ్మెల్యే అధీప్‌రాజ్



సబ్బవరం : మండల కేంద్రం లోని మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం మొట్టమొదటి వ్యవసాయ కమిటీ సమావేశం జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే అన్నంరెడ్డి అధీప్‌రాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్‌బికె ద్వారా అన్ని గ్రామాల్లో వ్యవసాయ విత్తనాలు, ఎరువులురైతులు వినియోగించుకోవాలి అని కోరారు. వ్యవసాయ రైతులకు ఉచితంగా మోటార్లు ,బోర్లని ఇస్తుందని అన్నారు మన ముఖ్యమంత్రి జగన్ రైతు పక్షపాతి అని అన్నారు రైతులకు ప్రభుత్వము ఉచితంగా పంట భీమా కల్పించింది అన్నారు వ్యవసాయ కమిటీలో 6 గురు సభ్యులు ఉంటారని వ్యవసాయ కమిటీ అద్యక్షుడిగా విరోతి చిన అప్పల నాయుడిని నియమించారు రైతుల విలువైన సలహాలను కమిటీ సభ్యులకు అందిచాలని కోరారు. అనంతరం వ్యవసాయ కమిటీ అధ్యక్షుడిగా నియమితుడైన విరోతి చైనా అప్పల నాయుడుకు ఎమ్మెల్యే అధీప్‌రాజ్ వ్యవసాయ కమిటీ సభ్యులు శాలువా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి పోతల సత్యన్నారాయణ, తహశీల్దార్ కె.రమాదేవి, తుంపాల అప్పారావు,సాలాపు వెంకటేశ్వరరావు, వనం అచ్చెమ్ నాయుడు, వడ్డాది అప్పల రాజు, దనిమిరెడ్డి శ్రీను ,సబ్బవరపు సత్యన్నారాయణ బుజ్జి, బి.పద్మావతీ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# 44వవార్డులో దోబీ ఘాట్ ప్రారంభించిన కె.కె.రాజు



అక్కయ్యపాలెం : విశాఖ ఉత్తర నియోజకవర్గం 44వార్డు శ్రామికనగర్ లో 8లక్షల రూపాయల నిధులతో నిర్మించిన శ్రీ గౌరీ రజక సంక్షేమ సంఘం వారి దోబీ ఘాట్ ను సోమవారం ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె రాజు ముఖ్య అతిథిగా పాల్గొని రిబ్బను కట్ చేసి రజక దోబీ ఘాట్ ప్రారంభించారు.


ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బానాల శ్రీను,అనిల్ కుమార్ రాజు ,హాబీబ్, పి.గోపి,యం.గోపి, రామారావు, బసీర్,డి.లక్ష్మి,44వార్డు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# శరన్నవరాత్రులకు ముస్తాబవుతున్న కన్యాకాపరమేశ్వరి ఆలయం



విశాఖపట్నం : పాతనగరం కురుపాం మార్కెట్ ప్రాంతంలో వున్న శ్రీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయం లో లివాసవి దేవి శరన్నవరాత్రుల మహోత్సవములులి ఈనెల 17వ తేది నుండి 25వ తేదీ వరకు నిర్వహించడానికి ఏర్పాట్లు చేశారు. 143 సంవత్సరాల చరిత్ర గల కన్యకాపరమేశ్వరి దేవా లయంలో ఈ సంవత్సరం కరోనా కారణంగా నిరాడంబరంగా జరు పతలపెట్టిన శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా అమ్మవారి మూలవిరాట్ ను ప్రతీరోజు రోజుకొక అవతారమూర్తి రూపంలో అలంకరించి విషేష పూజాదికాలు దేవాలయ అర్చకసేవాములచే నిర్వహిస్తున్నట్లు దేవాలయ అధ్యక్ష కార్యదర్శులు శ్రీయుతులు పెనుగొండ వెంకట చంద్రశేఖర్ మరియు దోమా వెంకట బాలాజీ కుమార్ తెలిపారు. ఈ సంవత్సరం కరోనా విపత్తు కారణంగా శరన్నవరాత్రుల్లో మహిళలచే ప్రత్యేక పూజలు నిర్వహించడంలేదని తెలిపారు. అమ్మవారికి శరన్నవరాత్రుల్లో ప్రతీరోజు పరోక్షపద్ధతిలో భక్తులు తమ గోత్రనామాలతో పూజ చేయించదలచే భక్తులు ముందుగా దేవస్థానంలో సంప్ర దించి నామమాత్రపు రుశుం చెల్లించవలసి వుంటుందని చెప్పారు. చాంద్రమానేన శార్వరినామ సంవత్సరం ఆశ్వీయుజ శుద్ధ పాడ్యమి తేది 17 అక్టోబర్ నాడు ప్రారంభమయ్యే శరన్నవ రాత్రుల్లో 17వ తేది నాడు బాలాత్రిపుర సుందరి దేవి, 18వ తేది నాడు లలితాదేవి, 19వ తేది నాడు అన్న పూర్ణ దేవి, 20వ తేది నాడు రాజరాజేశ్వరి దేవి, 21 తేదీ నాడు సరస్వతి దేవి, 22 తేదీ నాడు గాయత్రిదేవి, 23వతేదీ నాడు మహాలక్ష్మి దేవి, 24వ తేదీ నాడు లక్ష్మీనరసింహస్వామి రూపంలోను, 25వ తేది నాడు కాళికాదేవి రూపంలో అలంకరణ వుంటుందని తెలిపారు. శరన్నవ రాత్రుల ఉత్సవాలు సందర్భంగా అమ్మవారిని ఉదయం 8.30గం. ల నుండి రాత్రి 9గంటల వరకు దర్శనం కలిగిస్తున్నట్ల తెలిపారు. 26వ తేది ఉదయం నిమ్మజ్జనం, మధ్యాహ్నం నారాయణ సేవ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు తప్పనిసరిగా మాస్కులు ధరించి రావాలని, సామాజిక దూరం పాటించి దర్శనం కల్గించేవిధంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

## వాసుపల్లి సహకారంతో
# పార్టీ అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తాను
## వైస్సార్సీపీ నగర మాజీ యూత్ ప్రెసిడెంట్ విల్లూరి భాస్కరరావు



విశాఖపట్నం : విశాఖ దక్షిణ శాసన సభ్యుడు వాసుపల్లి గణేష్ కుమార్ వైఎస్ఆర్ పార్టీ కి మద్దతు తెలిపిన సందర్భంగా వైస్సార్సీపీ నగర మాజీ యూత్ ప్రెసిడెంట్ విల్లూరి భాస్కరరావు సోమవారం తన అనుచరులతో కలిసి సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా వాసుపల్లి మాట్లాడుతూ దక్షిణ నియోజకవర్గంలో అందరిని కలుపుకొని పని చేస్తానని హామీ ఇచ్చారు. జగన్మోహన్ రెడ్డి ఆశయాల మేరకు అన్ని సంక్షేమ పథకాలు అన్ని వర్గాల వారికి అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. విల్లూరి భాస్కరరావు మాట్లాడుతూ దక్షిణ నియోజవర్గాన్ని వాసుపల్లి అభివృద్ధి పథంలో నడుపుతున్నారని,తాను అన్ని విధాలా ఎమ్మెల్యే వాసుపల్లి కి సహకరిస్తానని చెప్పారు.ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దూరదృష్టి తో చేస్తున్న పనులు విశాఖ అభివృద్ధి కి ఎంతో ఉపయోగపడ తాయని అన్నారు.

జగన్మోహన్ రెడ్డి అశయాలమేరకు విజయ సాయిరెడ్డి ఆదేశాలతో వాసుపల్లి సహకారంతో పార్టీ అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తానని విల్లూరి భాస్కరరావు తెలిపారు. ఈ సంఘీభావ సమావేశంలో వీఎంఆర్ ఫౌండేషన్ సభ్యులు, విల్లూరి అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని అభినందనలు తెలిపారు.

## డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమాన్ని నిర్వహించిన
# ఉప కమిషనర్ (రెవెన్యూ) ఫణిరాం



విశాఖపట్నం : జివియంసి ప్రధాన కార్యాలయం సమావేశపు మందిరం నుండి డయల్ యువర్ కమిషనర్ ప్రోగ్రామును ఉప కమిషనర్ (రెవెన్యూ). ఫణిరాం టోల్ ఫ్రీ నం.1800-4250-0009 ద్వారా ఉదయం 10.00 గం. నుండి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫోన్ ద్వారా ప్రజలనుండి విజ్ఞప్తులు స్వీకరించారు. స్వీకరించిన విజ్ఞప్తులను స్వయంగా పరిష్కరించి తగు నివేదిక వెంటనే సమర్పించు నిమిత్తం ఆయా విభాగాల అధికారులను/ జోనల్ కమిషనర్లకు పంపించారు. ఇందులో ఒకటవ జోనుకు సంబందించి 05, రెండవ జోనుకు సంబందించి 04, మూడవ జోనుకు సంబందించి 05, నాల్గవ జోనుకు సంబందించి 05, అయిదవ జోనుకు సంబందించి 01, ఆరవ జోనుకు సంబం ధించి 02, ఎడవ జోను(అనకాపల్లి)కు సంబందించి 01, మొత్తము 23 ఫిర్యాదులు ఫోను ద్వారా స్వీకరించారు. ఈ ఫిర్యాదులను పరిశీలించిన కమీషనర్ డా. జి. సృజన ప్రధాన కార్యా లయ విభాగపు ఉన్నతాధికారులతోను, జోనల్ కమిషనర్లతోను మాట్లాడుతూ డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమంలో స్వీకరించిన ఫిర్యాదులు 03 రోజులలో పరిష్కరించేందుకుగాను తగు ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమీషనరు వి. సన్యాసి రావు, జాయింట్ డైరెక్టర్ (అమృత్) విజయ భారతి, అసిస్టెంట్ డైరెక్టర్(ఉద్యాన శాఖ) ఎం. దామోదర రావు తదితరులు పాల్గొన్నారు.

# బాధితులకు తగిన న్యాయం చేయాలి
## -కొండవాలు ప్రాంతాల్లో మల్లా పర్యటన



ములగాడ: విశాఖ పశ్చిమ నియోజకవర్గం పరిధి పారిశ్రామిక ప్రాంతం 59 వ వార్డు లో సోమవారం ఉదయం నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మల్ల విజయప్రసాద్ పర్యటించారు. గత రెండు రోజులుగా నగరంలో కురుస్తున్న వర్షాలకు కొండవాలు ప్రాంతాలు అన్నీ కూడా ప్రమాదకరంగా మారాయి. భారీ వర్షం కారణంగా జీవీఎంసీ 59వార్డ్ గణపతి నగర్ కొండ ప్రాంతంలో ఆదివారం రాత్రి రిటైనింగ్ వాల్ కూలి గృహంపై పడిన ఘోర విషాదఘటనలో 8 నెలల గర్భిణీ రామలక్ష్మి, కుమారుడు జ్ఞానేశ్వర్ (2) దుర్మరణం చెందగా,వీరుతోపాటు ఉన్న భర్త,అత్తలకు తీవ్ర గాయాలపాలు అవడంతో ఆసుపత్రికి తరలించిన విషయం తెలిసిందే. ఈ విషాద ఘటన తెలుసుకున్న విశాఖ పశ్చిమ వైకాపా ఇంచార్జ్ ,మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మల్ల విజయప్రసాద్ ప్రమాదం జరిగిన స్థలాన్ని సందర్శించి అక్కడ జరిగిన ప్రమాదం గురించి ప్రజలను ఆరా తీశారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కొండ ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అధికారులను ఆదేశించారు. అలాగే వారికి భోజన వసతి సదుపాయాలు కల్పించాలని సూచించారు. ఈ పర్యటనలో విజయప్రసాద్ తో పాటు వార్డు కార్పొరేటర్ అభ్యర్థులు పి వి సురేష్, పుర్రె పూర్ణ శ్రీ, నాయకులు పొట్టి మూర్తి, పుర్రె సురేష్, జిల్లా ట్రేడ్ యూనియన్ నాయకులు కలిదిండి బద్రీనాథ్, స్పందన ఇన్చార్జ్ జి బాబురావు, కృష్ణ, నర్సింగ్ పలు ప్రభుత్వ శాఖలకు చెందిన అధికారులు వార్డు వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# కొవ్వొత్తులతో నిరసన




అచ్యుతాపురం : ఉత్తరప్రదేశ్ హత్రాస్ లో దళిత యువతి మనిషాను అత్యాచారం చేసి, హత్యచేసిన దోషులను కఠినంగా శిక్షించాలని శ్రీ స్వామి వివేకానంద వికలాంగుల అసోసియేషన్ వ్యవస్థాపకులు మేరుగు నూకరాజు అన్నారు. ఆదివారం పూడిమడక గ్రామంలో శ్రీ స్వామివివేకానంద వికలాంగుల అసోసియేషన్ ఆద్వర్యంలో కొవ్వొత్తులతో నిరసన నిర్వహించారు . మనిషాను హత్యచేసిన చేసిన వారిని శిక్షించాలంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఇప్పటికైన మహిళలు, పిల్లలపై ఇంటువంటి సంఘటనలు జరగకుండ ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు, యువకులు పాల్గొన్నారు.

# విజయభాను సంపాదకీయం

## సమయోచిత వ్యూహకర్త

దక్కన్ పీఠభూమిలోని నడిగడ్డ ప్రాంతం పాములపర్తి వేంకట నరసింహారావు. వెనుకబడిన ప్రాంతంగా చెప్పుకోబడే అనర్ఘరత్నం. ఉత్తరాది వారి ఆధిపత్యంలో కొనసాగుతున్న కేంద్ర రాజకీయాల్లో, జాతీయపార్టీల్లో దక్షిణాది నాయకులు ప్రధానమంత్రి స్థాయికి ఎదగడం అరుదైన విషయం.

ఏడున్నర దశాబ్దాలకు దగ్గరున్న స్వతంత్ర భారత రాజకీయాల్లో దేవెగౌడ కొన్ని నెలల తాత్కాలిక ప్రధానమంత్రిత్వం తప్ప దక్షిణాదికి తగిన ప్రాతినిధ్యం లభించలేదు. అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో దేశ ప్రధాని పగ్గాలు చేపట్టి ఐదేండ్లు సమర్థ పాలననిచ్చి దక్షిణాది నాయకత్వ పటిమను దేశానికే కాదు ప్రపంచానికే చాటిచెప్పిన చాణక్య రాజనీతిజ్ఞుడు పీవీ నరసింహారావు. ఆ విశిష్ట నేత, ఈ నేల ముద్దుబిడ్డ పీవీ నరసింహారావు శతజయంతి (2020-21) ఉత్సవాలను ప్రభుత్వం ఏడాది పొడువునా జరుపుతుండటం ఆయనకు ఇస్తున్న సముచిత గౌరవం. పీవీకి భారతరత్న ఇవ్వాలన్న డిమాండ్ రోజురోజుకూ పెరుగుతున్నది. దీనిని సమర్థించే వాళ్లున్నారు. విమర్శిస్తున్న వాళ్లూ ఉన్నారు. ఇది సహజం కూడా.

పీవీ మీదున్న ప్రధాన ఆరోపణల్లో నూతన ఆర్థిక విధానాలకు భారతదేశంలో ద్వారాలు తెరిచాడని. పీవీ ప్రధాని పగ్గాలు చేపట్టే సమయానికి దేశం ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నది. బంగారం నిల్వలను కూడా తాకట్టు పెట్టి అప్పులు తీసుకునే దుస్థితిలో ఉంది. మరో దిక్కు రష్యా సోషలిస్టు కల విఫలమై అమెరికా ఆధిపత్య ఏకధ్రువ ప్రపంచం ఏర్పడే దిశలో ప్రపంచం పయనిస్తున్నది. క్యూబా లాంటి ఒకట్రెండు దేశాలు తప్ప ప్రపంచ దేశాలు గ్లోబలీకరణ ప్రభావం నుంచి తప్పించుకోలేని స్థితి. అలాంటి పరిస్థితుల్లో పీవీ రిజర్వ్‌బ్యాంక్ గవర్నర్‌గా పనిచేసిన ప్రముఖ ఆర్థిక నిపుణుడు మన్మోహన్‌సింగ్‌ను ఆర్థికమంత్రిని చేశారు. నూతన ఆర్థిక విధానాలకు శ్రీకారం చుట్టారు. ఆ రకంగా గ్లోబలైజేషన్‌ను అంగీకరించినట్టే. అది మంచిదా? చెడ్డదా? అనే చర్చ ప్రపంచమంతటా జరిగింది. చదువుల కోసం పశ్చిమ దేశాలకు వెళ్లేవారి సంఖ్య పెరిగింది. భారతదేశం లాంటి కుల సమాజంలో అట్టడుగు బహుజన కులాల వారు కూడా విదేశీ ఉద్యోగాలు పొందారు. ఇంగ్లీష్ మాధ్యమ చదువుల జోరు పెరిగింది. ఇలా చాలామందికి లాభం జరిగిందనే వాదనొక వైపుంటే వృత్తి పనులు దెబ్బతిని వృత్తి కులాల ఆదాయమార్గాలు దెబ్బతిన్నాయన్న వాదన మరో వైపుంది. ఏదేమైనా మొత్తం ప్రపంచాన్నే గ్లోబలైజేషన్ ప్రభావితం చేసింది. చైనా లాంటి కమ్యూనిస్టు దేశం కూడా కన్స్యూమరిజాన్ని ప్రోత్సహించి వ్యాపార సంస్కృతిని ఆహ్వానించిందంటే దాని ప్రభావమేమిటో అర్థమవుతున్నది కదా?

పీవీని నూతన ఆర్థిక విధానాలు ప్రవేశపెట్టినవాడిగా మాత్రమే చూడకూడదు. ఆ విధానాలు కావచ్చు, పీవీ, మన్మోహన్‌సింగ్‌ల ఆర్థిక విధానాల ఆలోచనాసరళి కావచ్చు భారతదేశాన్ని ఆర్థిక సంక్షోభం నుంచి రక్షించాయి. దేశ మత, ప్రాంతీయత, దేశీ వస్తువుల ఉపయోగం, రామానందతీర్థ శిష్యరికం, ఖద్దరు లాంటి గ్రామీణ పరిశ్రమలను ప్రోత్సహించడం జీర్ణించుకున్న పీవీ ప్రపంచీకరణను, నూతన ఆర్థిక విధానాలను బిగియారా కౌగిలించుకునే స్వభావం ఉన్నవాడు కాదు. దేశ ఆర్థిక దుస్థితిని చూసి వాటిని ప్రయోగాత్మకంగా మాత్ర మే ప్రవేశపెట్టానని అనేక సభల్లో చెప్పారు. నష్టాల్లో నడుస్తున్న పరిశ్రమలను సిక్ యూనిట్స్‌గా ప్రకటించాడు తప్ప ఒక్క కర్మాగారాన్నీ మూసివేయలేదు. ప్రైవేటీకరణ చేయలేదు. జీతాలను ఆపలేదు. కానీ ఆ తర్వాత కేంద్రంలో వచ్చిన ప్రభుత్వం అన్ని కర్మాగారాలను మూసివేసి లక్షల మందిని రోడ్డుపై నిలబెట్టింది. ఎవరి బాధ్యత ఎంతున్నా పీవీ ప్రారంభించిన ఆర్థిక విధానాలే ఏ పార్టీ ప్రభుత్వం వచ్చినా గత పాతికేండ్లకు పైగా కొనసాగుతున్నాయన్నది వాస్తవం. అప్పుడున్న దేశ ఆర్థికస్థితిని దృష్టిలో పెట్టుకొని తప్పనిసరై ప్రయోగాత్మకంగా మాత్రమే పీవీ నూతన ఆర్థిక విధానాలు ప్రవేశపెట్టాడు తప్ప లక్షల మంది ఉద్యోగాలు తీసివేయడానికి కాదు. ఆ పాపం ఆ తర్వాత వచ్చిన ప్రధానమంత్రులదే తప్ప పీవీది కాదు. ఆయనను దేశాన్ని ఆర్థిక సంక్షోభం నుంచి, గ్లోబల్ మాయ ఆర్థిక విధ్వంసం నుంచి కాపాడినవాడిగా చూడాలే తప్ప గ్లోబలైజేషన్‌ను ఆహ్వానించినవాడుగా కాదు. ఆ సమయంలో పీవీ దేశ ప్రధాని కావడం కాకతాళీయమే. ఆ స్థానంలో ఎవరున్నా గ్లోబలైజేషన్‌పై ప్రతిఘటన ఆ మాత్రంగా కూడా ఉండేది కాదేమో!

పీవీ యాభయ్యేండ్లకు పైగా కాంగ్రెస్ పార్టీకి సేవ చేశారు. రాష్ట్ర మంత్రి, ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రి, ప్రధానమంత్రి స్థాయివరకు ఎదిగారు. నెహ్రూ కుటుంబంలో ఇందిరాగాంధీకి, రాజీవ్‌గాంధీకి అత్యంత సన్నిహితులు. సలహాదారులు కూడా. కష్టకాలంలో కాంగ్రెస్‌ను ఆదుకొని గట్టెక్కించారు.

# అమరావతి రైతుల దీక్షపై సీఎం జగన్ స్పందించాలి




విశాఖపట్నం : గత 300 రోజులు అమరావతి చేస్తున్న రైతులు నిరసన దీక్ష కు సంఘీభావంగా రాష్ట్ర తెలుగుదేశం కార్యదర్శి ఎండి. నజీర్ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పత్రికా సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశంలో నజీర్ మాట్లాడుతూ 300 రోజులు గా రాష్ట్ర రాజధాని కోసం భూములిచ్చిన అమరావతి రైతులు నిరసన దీక్షలు చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి కి కనీసం స్పందించలేదని మండిపడ్డారు. అమరావతి పుణ్యభూమని పంచారామాల్లో ఒకటైన అమరావతి క్షేత్రం రాజధాని పరిసరాల్లో ఉందన్నారు. పురాణ ఇతిహాసాల ప్రాముఖ్యం తెలియకుండా కేవలం చంద్రబాబు నాయుడు మీద అక్కసుతో రాజధానిని తరలించే ప్రయత్నం చేయడం జగన్మోహన్ రెడ్డి మూర్ఖత్వానికి నిదర్శనమని అన్నారు.

రాజధాని నిర్మాణం పూర్తయితే ప్రపంచంలో 8వ వింత అయ్యుండేదని, దేశంలో ఎక్కడా లేని విధంగా 33వేల ఎకరాలు రాజధాని కోసం సమకూర్చడం ఒక్క చంద్రబాబు నాయుడు వల్లే సాధ్యమైందన్నారు.

రాజధాని పూర్తయితే ప్రభుత్వం దగ్గర దాదాపు 5కోట్ల చదరపు గజాల మిగులు భూమి ఉండేదని,దీనివల్ల ప్రభుత్వంకు20లక్షల కోట్లు ఆదాయం వచ్చి ఉండేదని నజీర్ అభిప్రాయపడ్డారు.



ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి (రిమ్స్ )అభివృద్ధి సొసైటి సభ్యులుగా మెంటాడ పద్మావతి నియమితులైన సందర్భంగా శ్రీకాకుళం జిల్లా తెలగ సంక్షేమ సంఘం తరపున హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్న ద్వారపు అజిత్ కుమార్.

## ముత్యాలమ్మపాలెం సముద్రతీరాన్నీ పరిశీలించిన అధికారులు



పరవాడ : తుఫాన్ కార ణంగా ఎడతరుపు లేకుండా కురిసిన వర్షాలు కారణంగా పర వాడ మండలము ముత్యాలమ్మ పాలెం సముద్రతీరాన్ని పరవాడ సర్కిల్ ఇన్స్ పైక్టర్ ఉదయ్ కుమార్ మరియు పరవాడ మండల తహశీల్దార్ బివి.రాణి పరిశీ లించారు. తుఫాన్ కారణంగా సముద్రంలోనికి ఎవరు వేటకు వెళ్ళరాదు అని మత్సకారులుకు హెచ్చ రించారు.

# జర్నలిస్టుల సంక్షేమమే అకాడమీ లక్ష్యం

- సంక్షేమానికి ముఖ్యమంత్రి కట్టుబడి వున్నారు
- ఫేక్ జర్నలిస్టుల తొలగింపు తరువాతే పధకాల వర్తింపు
- విజెఎఫ్ మీట్ ద ప్రెస్‌లో ఛైర్మన్ దేవిరెడ్డి శ్రీనాథ్
- కోవిడ్ ఫ్రంట్ వారియర్లుగా జర్నలిస్టులను గుర్తించాలి.
- 50 లక్షల హెల్త్ ఇన్సూరెన్సును వర్తింపు చేయాలి
-అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు మంజూరు చేయాలి
- వైజాగ్ జర్నలిస్టుల ఫోరం



విశాఖపట్నం : జర్నలిస్టుల సంక్షేమం ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడమీ లక్ష్యమని ఎపి ప్రెస్ అకాడమీ చైర్మన్ దేవిరెడ్డి శ్రీనాథ్ పేర్కొన్నారు. జర్నలిస్టుల సంక్షేమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి కట్టుబడి ఉన్నారని ఆయన స్పష్టం చేశారు. సోమవారం వైజాగ్ జర్నలిస్టుల ఫోరం నిర్వహించిన మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఫేక్ జర్నలిస్టుల తొలగింపు ప్రస్తుతం జరుగుతుందన్నారు. అ తరువాత జర్నలిస్టుల సంక్షేమం పథకాలు అమలవుతాయిని ఆయన వెల్లడించారు. అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఫేక్ జర్నలిస్టుల తొలగింపు ప్రస్తుతం జరుగుతుందన్నారు. అ తరువాత జర్నలిస్టుల సంక్షమ పథకాలు అమలవుతాయిని ఆయన వెల్లడించారు. జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల జారీ ప్రక్రియకు జాప్యంకు అది కూడా ఒక కారణం అన్నారు. వీజేఎఫ్ అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు ఆధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో చైర్మన్ దేవిరెడ్డి శ్రీనాథ్ పలు విషయాలను ప్రస్తావించారు. పలువురు జర్నలిస్టులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రెస్ అకాడమీ ప్రభుత్వం కోసమో, ప్రభుత్వం తరుపునో పనిచేస్తుందని భావించవద్దన్నారు. గతంలోనే ప్రెస్ అకాడెమీ చైర్మన్‌లు వారి కారణాల దృష్ట్యా జర్నలిస్టులకు మేలు పూర్తిగా చేసి వుండకపోవచ్చునని తాను జర్నలిస్టుగానే మెలిగిన జర్నలిస్టుల గురించి పూర్తిగా తెలిసిన వ్యక్తిగా మంచి చేయాలనే తలంపుతో ఉన్నట్టుగానే శ్రీనాథ్ వెల్లడించారు. అందులో బాగంగానే తాను చైర్మన్ అయ్యాక జర్నలిస్టులకు శిక్షణా తరగతులు కోవిడ్ దృష్ట్యా జామ్‌లోనే మొదట విశాఖపట్నంలోనే నిర్వహించామన్నారు. ఇక్కడి జర్నలిస్టులు బాగా స్పందించి సహకరించారన్నారు. రాష్ట్రంలోనే మిగిలిన అన్ని జిల్లాలకు వర్తింప చేసి తిరిగి ప్రత్యక్షక్ష్యంగా కలిసే అలోచనలో ఉన్నట్టుగానే ఆయన పేర్కొన్నారు. జర్నలిస్టులకు ఇప్పించే ప్రక్రియ జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా పలు పుస్తకాలను జర్నలిస్టులకు ఉపయోగపడే విధంగా ముద్రించి సిద్ధం చేశామని చెప్పారు. జర్నలిస్టులు రాసే వార్తాంశాలు నిజ నిర్ధారణ చేసుకొనే రాయాలని ఫేక్ కథనాలు కూడదన్నారు. వివిధ శాఖలు అందించే పథకాలను వాటిని జర్నలిస్టులు ఉపయోగించుకొని వార్తాంశాలు మలచుకొనేందుకు వీలుగా ప్రత్యేక వెబ్ సైట్‌ను రూపొందించి అందుబాటులోనికి తెస్తున్నట్టుగా ప్రెస్ అకాడమీ చైర్మన్ దేవిరెడ్డి శ్రీనాథ్ ప్రకటించారు. ఇది గ్రామీణ జర్నలిస్టులకు అత్యంత ప్రయోజనకరంగా కాగలదని ఆశాభావం వ్యక్తం చేశారు. జర్నలిస్టుల యూనియన్‌ల మధ్య పోరాట ధోరణీ, వ్యతిరేక ధోరణి ఉండడం వలన జర్నలిస్టులు నష్టపోతున్నారని ఆయన చెబుతూ వైజాగ్ జర్నలిస్టుల ఫోరంలా యూనియన్‌లకు అతీతంగా కలిపి కార్యక్రమాలు చేసుకోగలిగితే సంక్షమం సాధించుకోవడం కష్టం కాదన్నారు. వీజేఎఫ్ యూనిటీని ఇతర జల్లాల ప్రెస్‌క్లబ్‌లకు తాను ఉదాహరణగా వివరిస్తానని చెప్పారు. భోగస్ జర్నలిస్టులకు ఏరివేస్తే మంచి చేసేందుకు తాను జర్నలిస్టులకు మంచి చేసేందుకు సిద్దమేనని తన ప్రతిపాదనకు ముఖ్యమంత్రి స్పందించారని ప్రస్తుత ఫేక్ జర్నలిస్టుల ఏరివేత జరుగుతుందన్నారు. అందువలనే అక్రిడేషన్‌ల మంజారులో జాప్యం జరుగుతుందని దేవిరెడ్డి శ్రీనాథ్ స్పష్టం చేశారు. జర్నలిస్టుల ముసుగులో జరుగుతున్న దందాలను తొలగిస్తామన్నారు. టెక్నాలజీ దాడి నుంచి జర్నలిస్టులు రక్షించుకోవడానికి తమను తాము అప్ గ్రేడ్ చేసుకోవాలని సూచించారు. అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ళ పట్టాలు సభకు అధ్యక్షత వహించిన వైజాగ్ జర్నలిస్టుల ఫోరం అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ కోవిడ్‌లో విశేన సేవలు అందించిన జర్నలిస్టులకు కోవిడ్ వారియర్స్‌గా ప్రభుత్వం గుర్తించేలా ప్రెస్ అకాడామీ చైర్మన్ కృషి చేయాలని కోరారు. హెల్త్ ఇన్స్యూరెన్స్ 50 లక్షల రూపాయిలు వర్తించేలా దోహదపడాలని కోరుతూ అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ళ పట్టాలు మంజారు జరిగేలా ప్రభుత్వంను ప్రెస్ అకాడమీ చైర్మన్ సహకరించాలని ప్రతిపాదించారు. వైజాగ్ జర్నలిస్టుల ఫోరం ధేశంలోనే ఇతర ప్రెస్‌క్లబ్‌లకు ఆదర్శంగా జర్నలిస్టుల సంక్షక్షమానికి చేపడుతున్న కార్యక్రమాలను ఈ సందర్భంగా చైర్మన్ దేవిరెడ్డి శ్రీనాథ్‌కు వివరించారు. అందరి సహకారంతోనే 11 దేశాల్లో వీజేఎఫ్ సన్నిహిత సంబంధాలు , కార్యకలపాల అనుసంధానం ఉందన్నారు. దేశ వ్యాప్తంగా ఉన్న ప్రెస్‌క్లబ్‌లతో వున్న అనుసంధానం వివరించారు. వీజేఎఫ్ కార్యదర్శి ఎస్ దుర్గారావు మాట్లాడుతూ వివిధ జిల్లాల ప్రెస్‌క్లబ్‌ల జర్నలిస్టులతో నిర్వహించిన నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్‌లు వంటివి చైర్మన్ ముంధు అవిష్కరించారు. ఇక మీదట జరిగే క్రీడలలో శ్రీనాథ్ స్వయంగా పాల్గొని ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో భాగంగా ప్రెస్ అకాడమీ చైర్మన్ దేవిరెడ్డి శ్రీనాథ్‌ను ఉచిత రీతిన సత్కరించారు. విజేఎఫ్ ఉపాధ్యక్షులు నాగరాజ్ పట్నాయక్ స్వాగతోపన్యాసంతో ప్రారంభమైన కార్యక్రమంలో మరో ఉపాధ్యక్షక్షులు టి నానాజీ, జాయింట్ సెక్రటరీ దాడి రవికుమార్, కార్యవర్గసభ్యులు ఇరోతి ఈశ్వరావు, ఎంఎస్ఆర్ ప్రసాద్, పి దివాకర్, వరలక్ష్మి, గయాజ్, శేఖర్ మంత్రి తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా ఆర్‌డిడి మణిరామ్, డిపిఆర్వో వెంకటరాజు గౌడ్‌ను వీజేఎఫ్ సభ్యులు ఉచితరీతిన సత్కరించారు.




# అమరావతి నే రాష్ట్ర రాజధానిగా కొనసాగించాలి

## - శ్రీకాకుళం పార్లమెంటరీ నియోజకవర్గ టీడీపీ అధ్యక్షుడు కూన రవి కుమార్




శ్రీకాకుళం : ప్రజా రాజధానిగా ఖ్యాతి పొంది అందరికి అందుబాటులో ఉండే అమరావతి లోనే రాజధాని ని కొనసాగించాలని శ్రీకాకుళం పార్లమెంట్ నియోజకవర్గం టీడీపీ అధ్యక్షులు కూన రవి కుమార్ , శ్రీకాకుళం నియోజకవర్గం టీడీపీ ఇంచార్జి మాజీ ఎమ్ ఎల్ ఏ గుండ లక్ష్మి దేవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అమరావతి నే రాష్ట్ర రాజధాని గా కొనసాగించాలని ఆప్రాంత రైతుల పోరాటం నేటి తో 300 రోజులు అయిన సందర్భంగా వారికి సంఘీభావం గా జాతీయ టీడీపీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం సోమవారం 3 వ రోజు కార్యక్రమం స్థానిక ఎమ్ ఆర్ ఓ ఆఫీస్ లో అమరావతి నే రాష్ట్ర రాజధాని గా కొనసాగించాలని ప్రభుత్వానికి శ్రీకాకుళం ఎమ్ ఆర్ ఓ ద్వారా వినతిపత్రం అందించడం జరిగింది, అంతకు ముందు ఆఫీస్ ముందు అమరావతి నే రాజధాని గా,ఉంచాలని ఆ ప్రాంత రైతులకు మద్దతుగా నినాదాలు చేసిన అనంతరం కూన రవికుమార్ , గుండ లక్ష్మీదేవి మాట్లాడుతూ దేశంలా గాని, ప్రపంచంలా ఎక్కడ 3 రాజధానుల లేవని, మన రాష్ట్రం లా కూడా అలాంటి నిర్ణయం కూడదని అన్నారు. గత 300 రోజులు గా రాష్టాభివృద్ధి కోసం రాజధానికి భూములు ఇచ్చిన రైతులును ప్రభుత్వం పట్టించుకోని వారికి న్యాయం చేయాలని, ముఖ్యం గా దళిత సోదరులు ఎక్కువ గా భూములిచ్చారని వారిభివృద్ధి కూడా మనకు ముఖ్యం అని అందరికి అన్నంపెట్టే రైతులు కంట కన్నీళు రాష్టనికి మంచిది కాదని, అమరావతి అభివృద్ధిచేస్తే అదే మన రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తోందని, ఆర్థిక లోటు నిరుద్యోగ సమస్య లు తీరుస్తోంది అని భవిష్యత్ తరాలు కు బంగార భవిష్యత్ ఏర్పాటు అవుద్దని అందరి ఆమోదయోగ్య మైన అమరావతి ప్రజా రాజధాని అని రాష్ట్రం లా అన్నిప్రాంతాల వారికి అందుబాటులో ఉండే ప్రాంతం అమరావతి అని కుల, మతాలకు అతీతం గా ఏర్పడి అన్ని వర్గాల వారి ఇష్టం తో ఏర్పాటు చేసిన రాజధాని ప్రాంతం అమరావతి అని కావునా ఇప్పటి కైనా ప్రభుత్వం, ముఖ్య మంత్రి వైయస్ జగన్ స్పందించి ఆ ప్రాంతం రైతుల వేదన, బాధలు అర్థం చేసుకొని వారికి అండ గా నిల్చి అమరావతి నే రాష్ట్ర రాజధాని గా కొనసాగించాలని కోరారు. అంతవరకు తెలుగుదేశం పార్టీ ఆ ప్రాంత రైతుల న్యాయమైన పోరాటానికి మద్దతు ఇచ్చి అండగా ఉంటోందని, అమరావతికోసం రాష్ట్రం లా అన్నివర్గాల ప్రజలు, పార్టీ లు అండగా ఉండి ఆ ప్రాంత రైతులు కు మద్దతుగా నిలిచాయని అందుకు అందరకు ధన్యవాదాలు అని అన్నారు, నగర టీడీపీ అధ్యక్షులు మాదారపు వెంకటేష్ మాట్లాడుతూ ఒకే రాష్ట్రం, ఒకేరాజధాని, అమరావతి అని, 2014లా ముఖ్యమంత్రి గా చంద్రబాబు అమరావతిని ప్రతిపాదించినపుడు ఇప్పటి అధికారపక్షం వైసీపీ, అలాగే మిగిలిన అన్ని పార్టీలు, అలాగే అన్ని ప్రాంతాల ప్రజలు రాజధాని ప్రాంతానికి మద్దతు ఇచ్చారని ఆ రోజు వైసీపీ అడ్డు చెపితే ఆ ప్రాంత రైతులు భూములు ఇవ్వడానికి ఆలోచించే వారని అందరూ ఏకాభిప్రాయం వ్యక్తం చేసారు కాబట్టి వారు ఎటువంటి అనుమానాలు, భయాలు లేకుండా భూములిచ్చారని, అయినా వారు భూములిచ్చింది చంద్రబాబు గారికి టీడీపీ కాదని, మన రాష్ట్రాభివృద్ధి కి బిడ్డల బంగారు భవిష్యత్ కోసం అని ఈరోజు అక్కడ రాజధాని విషయం లా ప్రభుత్వం వేరే నిర్ణయాలు తీసుకొంటూ ఉండటం తో ఆ ప్రాంత రైతులు, ముఖ్యం గా మహిళలు, పిల్లలు తో పాటు రోడ్డెక్కి 300 రోజులు గా అలుపెరగని పోరాటాలు చేస్తున్నారని, చాలామంది తమ ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు జరిగాయని, చాలా బాధాకరం అని కావునా ప్రభుత్వం తక్షణమే స్పందించి అమరావతి లోనే రాజధాని ఉంటోందని ప్రకటించి వేలాది రైతుల కుటుంబాలలో సంతోషం నింపి రాష్ట్రములో 300 రోజులు గా నెలకొన్న ఒ పెద్ద సమస్యకు పరిస్కారం చూపాలని వెంకటేష్ కోరారు. ఇంకా ఈ కార్యక్రమం లా నగర పార్టీ ప్రధాన కార్యదర్శి చిట్టి నాగభూషణం, మాజీ రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్లు, జిల్లా పార్టీ నాయకులు నగర టీడీపీ నాయకులు, డివిజన్ ఇంచార్జ్ లు, యువత, మహిళా నాయకులు, శ్రీకాకుళం రూరల్, గార మండల పార్టీ నాయకులు, సర్పంచ్ లు, మాజీ జడ్పీటీసీలు, ఎంపీటీసీ లు క్యాడర్ పాల్గొన్నారు.

## కరెంట్ షాకుతో
# దుక్కి టెద్దు మృతి

అనంతగిరి : అనంతగిరి మండలం పైనంపాడు పంచాయతీ ఎగువశోనభ గ్రామంలో సాగర బోయిన్న. సన్యాసిరావు దుక్కి టెద్దు, గ్రామంలో కరెంట్ స్థంభం నకు కరెంట్ సరఫరా అయి షాక్ తో చనిపోయినది. మిగిలిన స్థంభాలు నుండి కూడా కరెంట్ సరఫర. అవుతున్నదని స్తానిక ప్రజలు భయభ్రాంతులను తున్నారు నిర్లక్ష్యం వహిస్తే పశువులకే కాదు మనుషులకు ప్రమాదం జరిగే అవకాశం ఉంది. తక్షణమే విద్యుత్ శాఖ అధికారులు స్పందించి స్తంభాలకు విద్యుత్ రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అనంతగిరి మాజీమండల ఉపాధ్యక్షులు సీదరి గుండన్న అనంతగిరి మాజీ ఎమ్పీటీసి సభ్యులు దీసరి గంగరాజు, ప్రభుత్వానికి,అధికారులను కోరుతున్నారు.


మృతి చెందిన దుక్కిటెద్దు


విద్యుత్ సరఫరా అవుతున్న విద్యుత్ స్తంభం

## సమచారహక్కు చట్టం - 2005 పై
# అవగాహన సదస్సులు నిర్వహించాలి

అచ్యుతాపురం : సమచారహక్కు చట్టం - 2005 పై అవగాహన సదస్సులు నిర్వహిం చాలని యునైటెడ్ ఫోరమ్ ఫర్ ఆర్‌టిఐ మండల కన్వీనర్ కొనపల్లి అప్పలరాజు అన్నారు. సోమ వారం ఆయన స.హ చట్టం - 2005 అమలు లోకి వచ్చి 15సం. లు పూర్తిచేసుకున్న సంద ర్భంగా సహ చట్టంపై అవగాహన సద స్సులు నిర్వహించాలని తహశీల్దార్, పోలీసు స్టేషన్, మండల కార్యాలయాల్లో వినతిపత్రాలు అంద జేశారు. ప్రతి ప్రభుత్వ కార్యలయాలలో సహ చట్టం - 2005 బోర్డులు పెట్టాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మోటూరు రాజకుమార్, మేరుగురాజు, వేపు మోహన్ పాల్గొన్నారు.



## వైఎస్ఆర్ ఉచిత వ్యవస్యాయ విద్యుత్ పై
# అవగాహాన సదస్సు



అచ్యుతాపురం : రైతులకు మంచి జరగాలని రాష్ట్ర ప్రభుత్వం వైఎస్ఆర్ ఉచిత వ్యవస్యాయ విద్యుత్ పథకంను చేపట్టిందని విద్యుత్ ఏఈ రవిశంకర్ అన్నారు. సోమవారం ఆయన మండలంలో మడుతూరు సచివాలయంలో వైఎస్ఆర్ ఉచిత వ్యవస్యాయ విద్యుత్ పథకంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు మోటూరు సంజీవి, శనివాడ జువ్వాలనాయుడు, బలిరెడ్డి శ్రీను, తోట వెంకటేశ్, పంచాయితి కార్యదర్శి ఈశ్వరరావు, లైన్ మేన్ కన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

## 20లోగా నాడు-నేడు పనుల పూర్తి : కలెక్టర్

విజయనగరం : మనబడి నాడు-నేడు పనులను ఈ నెల 20వ తేదీలోగా పూర్తి చేయాలని కలెక్టర్ ఎం.హరిజవహర్‌లాల్ ఆదేశించారు. పూర్తి చేయించాల్సిన బాధ్యత మండల ప్రత్యేకాధికారుల దేనని స్పష్టం చేశారు. పాఠశాలల పునః ప్రారం భానికి సిద్ధమవుతున్న తరుణంలో ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ పనులను 20వ తేదీలోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. దీనికోసం ప్రత్యేకాధికారులు నిరంతరం మండలాల్లో పర్యటిస్తూ తనిఖీలు చేయాలని ఆదేశించారు.

# నియోజకవర్గంలో తీరనున్న తాగునీటి, రహదారి కష్టాలు


విలేఖరులతో మాట్లాడుతున్న చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ

- తాగునీటి పనులకు 104 కోట్లు,
- జల జీవన్ మిషన్ ద్వారా 111 కోట్లు మంజూరు
- గ్రామాలలో ఇంటింటికి వీధి కొళాయి ఏర్పాటు
- ఆర్ అండ్ బి రహదారులకు మహర్దశ
- చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ

చోడవరం : - జిల్లాలోని తాగునీటి కష్టాలు తీర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం విశాఖ రూరల్ జిల్లాకు 433 కోట్ల నిధులు మంజూరు చేయగా వాటిలో అత్యధికంగా చోడవరం నియోజకవర్గం లోని నాలుగు మండలాలకు 103 కోట్ల, 93 లక్షల, 50 వేలు (సుమారుగా 104) కోట్ల రూపాయల నిధులు, అలాగే జల జీవన్ మిషన్ ద్వారా ఆర్ అండ్ బి రహదారులు నిర్మాణానికి జిల్లాలో 150 కోట్లు మంజూరు కాగా ఒక్క చోడవరం నియోజకవర్గానికి 111 కోట్ల రూపాయల నిధులను ప్రభుత్వం మంజూరు చేసిందని స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ తెలిపారు. పట్టణంలోని కార్యాలయంలో స్థానిక విలేకరుల సమావేశంలో సోమవారం ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు నియోజకవర్గంలో తాగునీరు, గ్రామాలకు రహదారులు నిర్మాణాలపై ప్రజల నుంచి ఎక్కువగా వినతులు స్వీకరించడం జరిగిందన్నారు. ప్రజలకిచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం దృష్టికి తాగునీటి, రహదారుల సమస్యలు తీసుకు వెళ్ళడంతో నియోజకవర్గానికి ఎక్కువ నిధులు మంజూరు చేయించగలగామన్నారు. నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో 176 గ్రామాల్లో రక్షిత మంచినీటి పథకం నుంచి పైప్ లైన్లు ఏర్పాటు చేసి ఇంటింటి కులాయి పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. నవంబర్ నెలలో పనులు చేపట్టి, మార్చి నెలలో గా పనులు పూర్తి చేయడం జరిగిందన్నారు. అలాగే చోడవరం మండలం గంధవరం నుండి అర్జాపురం వరకు రెండు లైన్ల ఆర్ అండ్ బి రహదారుల నిర్మాణం, చోడవరం పట్టణంలోని కొబ్బరి తోట నుండి నరసయ్య పేట వరకు నాలుగు లైన్ల రహదారులు నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందన్నారు.

### 10 కోట్లతో గోవాడ సుగర్స్ ఆధునీకరణ పనులు

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి గోవాడ సుగర్ ఫ్యాక్టరీ కి సుమారుగా 86 కోట్ల రూపాయలను తీసుకురావడం జరిగిందని ఫ్యాక్టరీ కార్మికులకు పెండింగ్లో ఉన్న ఐదు నెలల జీతాలు ఇవ్వడంతోపాటు, రైతుల బకాయిలు పూర్తిగా చెల్లించడం జరిగిందన్నారు. అలాగే త్వరలోనే గోవాడ సుగర్ ఫ్యాక్టరీ కి 10 కోట్ల రూపాయలు మంజూరు కానున్నాయని, దీని ద్వారా షుగర్ ఫ్యాక్టరీ చెరకు క్రషింగ్ రోజు వారి సామర్థ్యం 4200 వరకు ఖచ్చితంగా ఆదేవిధంగా మిషనరీని ఆధునీకరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏడువాక సత్యారావు, వైసిపి సీనియర్ నాయకులు శరగడం సిమ్మి నాయుడు, ఆర్డబ్ల్యూఎస్ డీఈ శివరామకృష్ణ, వైసీపీ నాయకులు ఓరుగంటి నెహ్రూ, శరగడం నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పోడు వ్యవసాయం చేస్తున్న గిరిజనులందరకీ
# అటవీభూమి పట్టాలు ఇవ్వాలి

### గిరిజన సంఘం నాయకులు ధీసరి గంగరాజు

అనంతగిరి : అనంతగిరి మండలం పెద్దబిడ్డ గ్రామ పంచాయతీ మేడపర్తి గ్రామ గిరిజనులకు...

అటవీ పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని గిరిజన సంఘం ఆధ్వర్యంలో మండల తహసీల్దార్ వెం కట వరప్రసాద్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది.

మేడపర్తి గ్రామంలో 48 మందికి అటవీ పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని దరఖాస్తులు చేయగా 20 మంది కి మాత్రమే పట్టాలు పంపిణీ జాబితాలో పేర్లు ఉన్నాయి. మిగిలిన వారికి లేక పోవడంతో తహసీల్దార్ వారికి పట్టాలు ఇవ్వాలని దరఖాస్తు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో అనంతగిరి మాజీ ఎంపీటీసీ సభ్యులు దీసరి గంగరాజు, శిరగం. సత్యనారాయణ, గంగు నాయుడు గ్రామస్తులు పాల్గొన్నారు.


గిరిజనులు సాగుచేస్తున్న అటవీ భూములకు పట్టాలు మంజూరు చేయాలని కోరుతూ అనంతగిరి మండలంలో మహీంద్రా రోజువారి కి వినతి పత్రం అందజేసిన గిరిజనులు

## బొంకుల దిబ్బ యూత్ వారి ఆధ్వర్యంలో
# దేవినవరాత్రుల రాటోత్సవం
### ముఖ్య అతిథిగా వైసీపీ సీఇసీ సభ్యులు పైలా హాజరు



పరవాడ: పరవాడ గ్రామంలో బొంకులదిబ్బ యూత్ ఆధ్వ ర్యంలో నిర్వహిస్తున్న దేవి నవ రాత్రుల ఉత్సవాల్లో భాగంగా ఉదయం 9:30 గంటలకు పందిరి రాట వెయ్యడం జరి గింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా వైసిపి సిఇసి సభ్యులు పైల శ్రీనువాసురావు హజరై అయన చేతులు మీదగా రాటోత్సవం జరి గింది. అనం తరము పైలా మాట్లాడుతూ ప్రతి ఏడాదిలాగే ఈఏడాది కూడా దేవి నవరాత్రీలు ఉత్సవాలు అంగరంఘవైభవంగా నిర్వహిం చేందుకు ఏర్పాట్లు పూర్తిచేసామనీ అయన తెలిపారు. దీంట్లో బాగంగా తేదీ 17.10.2020 శనివారం ఉదయం 8:49 నిమషాలకు శ్రీ దుర్గాదేవి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం జరగబడుతుంది. తేదీ17.10.2020 నుండి 25.10.2020 వరకూ ప్రతిరోజు ఉదయం మరియు సాయంత్రం పూజాకార్యక్రమాలు జరుగుతాయి అని కమిటీ తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో చుక్క రామునాయుడు, సిరపురపు అప్పలనాయుడు, గెడ్డం ఉమ, పిఎమ్ సి ట్కట్కృట్క చైర్మన్ పైల హరీష్, పైల నరేష్,బండారు రామారావు, పైల టి.వి అప్పారావు, చీపురపల్లి శ్రీను,గండి మహేష్, పైల పైడం నాయుడు, మరియు బొంకులుదిబ్బ యూత్ సభ్యులు పాల్గొనాశ్రీను.

## కమిషనర్ ఆఫ్ పోలీస్‌ల ఆధ్వర్యంలో పలు పాన్‌షాపులు తనిఖీ
# భారీగా నిషేధిత గుట్కా, ఖైనీ ప్యాకెట్లు స్వాధీనం



విశాఖసిటీ : కమిషనర్ అఫ్ పోస్, విశాఖపట్నం సిటీ, డిప్యూటీ కమిషనర్ అఫ్ పోలీస్, క్లైమ్ మరియు అడిషనల్ డిప్యూటీ కమీషనర్ అఫ్ పోలీస్, క్రైమ్ వారి ఉత్తర్వులు మేరకు అసిస్టెంట్ కమిషనర్ అఫ్ పోలీస్, క్లైమ్ సిహెచ్.పెంటారావు నేతృత్వంలో, విశాఖపట్నం సిటీ వివిధ క్లైమ్ సట్- డివిజన్ ఇన్స్పెక్టర్ అయిన సిహెచ్.సింహాద్రినాయుడు, ఈస్ట్ సబ్ డివిజన్, ఇ.వెంకినాయుడు, ద్వారకా సబ్ డివిజన్, ఎస్.రాము, వెస్ట్ సబ్ డివిజన్, పి.సూర్యనారాయణ, సౌత్ సబ్ డివిజన్, పి.సూరి నాయుడు, నార్త్ సబ్ డివిజన్ లకు నిషేధిత గుట్కా, ఖైనీ ల గురించి రాబడిన సమాచారం మేరకు వారి ఆద్వర్యంలో సబ్ ఇన్స్పెక్టర్స్ మరియు వారి సిబ్బంది సహాయంతో ఏకకాలంలో వారి సబ్-డివిజన్ పరిధిలో ఉన్న పాన్‌షాప్స్ పై తనిఖీలు చేయగా - ఈస్ట్ సబ్ డివిజన్ లో మొత్తం గా సుమారు రూ.66,848/- విలువ చేసే 7178 నిషేధిత గుట్కా, ఖైనీ పాకెట్స్, ద్వారకా సబ్-డివిజన్ లో మొత్తం గా సుమారు రూ. 3,000/- విలువ చేసే 370 నిషేధిత గుట్కా, ఖైనీ పాకెట్స్, వెస్ట్ సబ్ డివిజన్ లో మొత్తం గా సుమారు రూ. 48660/- విలువ చేసే 5225 నిషేధిత గుట్కా, ఖైనీ పాకెట్స్ , నార్త్ సబ్ డివిజన్ లో మొత్తం గా సుమారు రూ.88,180/- విలువ చేసే 4409 నిషేధిత గుట్కా, ఖైనీ పాకెట్స్, సౌత్ సబ్-డివిజన్ లో మొత్తం గా సుమారు రూ. 12,268/- విలువ చేసే 3842 నిషేధిత గుట్కా, ఖైనీ పాకెట్స్ (మొత్తంగా రూ. 2,19,046/- విలువ చేసే 21,024 పాకెట్స్) స్వాధీనం చేసుకోవడమైనది. క్రైమ్ డిసిపి వి. సురేష్ బాబు వారి సిబ్బందిని అభినందించారు.



# గజపతినగరం వద్ద 188 కిలోల గంజాయి పట్టివేత
### ఒకరు అరెస్ట్, కారు స్వాధీనం

చోడవరం : మండలంలోని గజపతినగరం జంక్షన్ వద్ద అక్రమంగా తరలిస్తున్న 188 కిలోల గంజాయిని చోడవరం ఎస్ఐ విభూషణరావు పట్టు కున్నారు. ముందుగా అందిన సమాచారం మేరకు గజపతినగరం జంక్షన్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా ఏపీ 05 ఏ క్యూ 3159 నెంబరు గల టాటా ఇండిగో కార్ లో గుట్టుచప్పుడు కాకుండా తరలిస్తున్న గంజాయిని పట్టుకొని, కారులో ఉన్న వ్యక్తిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. పట్టుబడ్డ గంజాయి విలువ సుమారుగా 3 లక్షల, 76 వేల రూపాయలు ఉంటుందని ఎస్ఐ తెలిపారు. గంజాయి తరలింపు వినియోగించిన కారును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.



# కొండవాలు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## - మృతిని కుటుంబానికి తగిన న్యాయం జరిగేలా కృషి
## - 59వవార్డ్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థి షబ్నం



ములగాడ : కొండవాలు ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, కురిసే వర్షాల వలన కొండచరియలు విరిగి ప్రమాదాలు చోటుచేసుకునే అవకాశం ఉందని 59వార్డ్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థిని ఎం. డి. షబ్నం నివాసితులను హెచ్చరించారు. కురుస్తున్న భారీ వర్షాల కారణంగా 59వార్డ్ గణపతి నగర్ కొండ ప్రాంతంలో ఆదివారం రాత్రి రిటైనింగ్ వాల్ కూలి గృహంపై పడిన ఘోర విషాదఘటనలో 8 నెలల గర్భిణీ రామలక్ష్మి,కుమారుడు జ్ఞానేశ్వర్ (2) దుర్మరణం చెందగా,వీరుతోపాటు ఉన్న భర్త,అత్తలకు తీవ్ర గాయాలపాలు అవడంతో ఆసుపత్రికి తరలించిన విషయం తెలిసిందే. విషాద ఘటన తెలుసుకున్న 59 వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి ఎండి షబ్నంతో ప్రమాదం జరిగిన స్థలాన్ని సందర్శించి అక్కడ జరిగిన ప్రమాదం గురించి ప్రజలను ఆరా తీశారు. ఈ ప్రమాదం అత్యంత బాధాకరమని,ఈ ప్రమాదంలో మృతి చెందిన నివాసితులకు సంతాపం తెలియజేస్తూ, వారికి ప్రభుత్వం నుంచి తగిన న్యాయం జరిగే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలో నివసిస్తున్న ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, భవిష్యత్ లో ఇటువంటి ఘటనలు మళ్లీ జరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వాతావరణం పై ఎప్పటికప్పుడు తగు సూచనలు ఇవ్వడం లేదని అధికారులపై మండిపడ్డారు. ప్రమాదంలో నష్టపోయిన నివాసితులకు ఆర్థిక సహాయం అందించాలని గవర్నమెంటును డిమాండ్ చేశారు. సంఘటన స్థలాన్ని సందర్శించిన వారిలో 59 వ వార్డు కాంగ్రెస్ నాయకులు శివ, రమణ, నూరుద్దీన్ తదితరులు ఉన్నారు.



*వెలమపేట ఏరియాలో, లక్ష్మీ నగర్, పోస్ట్ ఆఫీస్ ప్రాంతాల్లో రెండు రోజుల నుంచి భారీ వర్షాలు పడుతున్న కారణంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వార్డు అధ్యక్షులు, కార్పొరేటర్ అభ్యర్థి, అలుపన కనకరెడ్డి సమక్షంలో జోన్ 3 కి సంబంధించిన జివియంసి సిబ్బంది, జోనల్ కమిషనర్, సన్యాసినాయుడు, ఏసీపీ, అమ్మాజీ, ఏపీ డి.నాగమణి, ఎస్ ఎస్, డేవిడ్, వచ్చి, లక్ష్మీ నగర్ ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అంతేకాక అక్కడ వున్నా వర్షపు నీటిని, కాలువల్లో పొంగిపొర్లుతున్న నీటిని తొలగించడం జరిగినది.*



*41వ వార్డ్ కార్పొరేటర్ అభ్యర్థి ఫాతిమా కుటుంబ సభ్యులు విశాఖ దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ ను ఆశీల్ మెట్ట, ఎమ్మెల్యే కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛము, శాలువాతో సన్మానించారు.*

## జెడ్పీ హైస్కూల్ కు కంప్యూటర్ బహుకరణ




అన్నవరం : తూ.గో.జిల్లా అన్నవరం స్దానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు స్దానిక రైల్వే స్టేషన్ రోడ్డు నందు ఉన్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు సుమారు రూ.40,000/- విలువైన డెల్ కంపెనీ కంప్యూటర్ ను బహుకరించారు.ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ లాస్య,హరి,బాలాజీ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు రెడ్డి కంప్యూటర్ బహుకరించిన స్టేట్ బ్యాంక్ రీజనల్ మేనేజర్ కు ఫోన్ ద్వారా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు.ఈ సందర్భంగా శర్మ,రవి మాష్టారు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వార్కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## హెచ్చరికలున్నా......చర్యలు సున్నా
## లోతట్టు కొండవాలు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
### - తెదేపా ఎమ్మెల్యే గణబాబు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే గణబాబు

ములగాడ: కురుస్తున్న భారీ వర్షాలపై వాతావరణం శాఖ హెచ్చరికలు జారీ చేసిన, ప్రభుత్వం, జీవీఎంసీ, మండల అధికారులు గాని ఆదిశగా చర్యలు తీసుకోవడంలో పూర్తిగా విఫలమెయ్యారని పశ్చిమ తెదేపా ఎమ్మెల్యే పి. గణబాబు ప్రభుత్వం పై ధ్వజమెత్తారు. భారీ వర్షం కారణంగా కారణంగా జీవీఎంసీ 59వార్డ్ గణపతి నగర్ కొండ ప్రాంతంలో ఆదివారం రాత్రి రిటైనింగ్ వాల్ కూలి గృహంపై పడిన ఘోర విషాదఘటనలో 8 నెలల గర్భిణీ రామలక్ష్మి,కుమారుడు జ్ఞానేశ్వర్ (2) దుర్మరణం చెందగా,వీరుతోపాటు ఉన్న భర్త,అత్తలకు తీవ్ర గాయాలపాలు అవడంతో ఆసుపత్రికి తరలించిన విషయం తెలిసిందే. విషాద ఘటన తెలుసుకున్న ఎమ్మెల్యే గణబాబు ప్రమాదం జరిగిన స్థలాన్ని సందర్శించి అక్కడ జరిగిన ప్రమాదం గురించి ప్రజలను ఆరా తీశారు. ఈ ప్రమాదం అత్యంత బాధాకరమని,ఈ ప్రమాదంలో మృతి చెందిన నివాసితులకు సంతాపం తెలియజేసారు. ప్రభుత్వం నుంచి తగిన న్యాయం జరిగే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలో నివసిస్తున్న ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, భవిష్యత్ లో ఇటువంటి ఘటనలు మళ్లీ జరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లోతట్టు, కొండవాలు ప్రజలకు పునరావాసం కల్పించాలని కోరారు. గత తెదేపా ప్రభుత్వం హయాంలో ప్రమాదాల నివారణకు రక్షణ గోడలను నిర్మించామన్నారు. ఇప్పటి ప్రభుత్వం అటువంటి చర్యలు తీసుకొకపోవడం, ప్రమాదాల నివారణకు తగిన చర్యలు తీసుకోకపోవడం దారుణమన్నారు. ప్రమాదంలో నష్టపోయిన నివాసితులకు ఆర్థిక సహాయం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సంఘటన స్థలాన్ని సందర్శించిన వారిలో వార్డ్ తెదేపా కార్పొరేటర్ అభ్యర్థి లాలం లావణ్య, నాయకులు రామ్మోహన్ నాయుడు,కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## రొంపల్లి పంచాయతీలో గ్రామాలకు
# రహదారి సౌకర్యం కల్పించాలి
### గిరిజన సంఘం నాయకులు



అనంతగిరి : అనంతగిరి మండలం రోంపల్లి పంచాయతీ. పసిని. మర్రివలస. గాదిలోవ. బూరుగ. దబ్బలపాడు చిలకలగెడ్డ పంచాయతీ మెట్టపాలెం. దబ్బలపాడు. విజయనగరం జిల్లా డీ. కె. పర్తి పంచాయతీ గ్రామాలకు కురుస్తున్న భారీ వర్షాలకు గోస్తనీ నది గెడ్డ ఉధృతంగా ప్రవహించడం వలన రాల్లువేసి దాటుతున్న దారి పూర్తిగా కోతకు గురైంది. ఆయా గ్రామాల్లో ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బంలు పడుతున్నారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి చిలకలగెడ్డ పంచాయతీ దాసరితోట నుండి పసిని మీదుగా రాభ నుండి రోంపల్లి పంచాయతీ వరకు 20 కిలోమీటర్ల పూర్తి స్థాయిలో రోడ్డు సౌకర్యం కల్పించాలని పాడేరు ఐటిడిఎ ప్రోజేక్టు అధికారి వెంకటేశ్వర్ గారు జిల్లా కలెక్టర్ వారు స్పందించి రహదారులు వెంటనే మంజూరు చేయాలని, గిరిజన సంఘం నాయకులు ధీసరిగంగరాజు, ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# విద్యాకానుక ద్వారా నాణ్యమైన విద్య



కంచరపాలెం : ప్రతి పేద విద్యార్థికి నాణ్యమైన విద్యను అందించే లక్ష్యంతో వైసీపీ ప్రభుత్వం ముందుకు వెళ్తుందని వైసీపీ ఉత్తర నియోజక వర్గం సమన్వయ కర్త కెకె.రాజు పేర్కొన్నారు. ఈ మేరకు కప్పరాడ జీవియంసి ప్రాథమిక పాఠశాలలో సోమవారం జగనన్న విద్యా కానుక ద్వార విద్యార్థులకు స్కూల్ బాగ్, పుస్తకాలు, బూట్లు, బెల్టు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు చల్లా ఈశ్వర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.



*నావెల్ క్యాంటీన్ ఎదురుగా బీచ్ ఏరియా లో నిర్మించిన శ్రీశ్రీశ్రీ గంగమ్మ తల్లి ఆలయం ప్రారంభోత్సవ ఆహ్వానాన్ని విశాఖ దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ కు అందజేస్తున్నవిశాఖ మత్స్యకారుల సంఘం నాయకులు*



*34వ వార్డ్ కొబ్బరితోట శెట్టి బలిజ సేవా సంఘం కమిటీ అధ్యక్షుడు బి.సీహెచ్. అప్పారావు ఆధ్వర్యంలో విశాఖ దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలుసుకుని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ పిల్లి సత్తిబాబు, జాయింట్ సెక్రటరీ నాగుల శ్రీనివాస్‌రావు, కమిటీ సభ్యులు నాగమణి, నూకరాజు, లావణ్య, రాజు, కనకరాజు, దేముడు, అప్పారావు, బుజ్జి తదితరులు హాజరయ్యారు.*

## కొండపై ఆవాసాలు....
# అరచేతిలో ప్రాణాలు

గాజువాక: నీడకోసం నిరుపేదలు కొండపై ఆవాసాలు ఏర్పరచుకొని ప్రమాదపు నీడలో జీవిస్తున్నారు. ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని బిక్కు బిక్కు మంటూ గడుపుతున్నారు. ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందో నని భయాందోళనకు గురవుతున్నారు. కొంత మంది అధికారుల నిర్లక్ష్యం,కొందరి రాజకీయ నాయకుల ప్రోద్భలం, ప్రజల అమాయకతత్వం, చోటా నాయకుల అక్రమ సంపాదనకు సామాన్య ప్రజల ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి. పచ్చని కొండల పై అక్రమనిర్మాణం జరిగినప్పుడే సంబంధిత అధికారులు అడ్డుకట్ట వేసి ఉంటే ప్రమాద బారిన పడే అవకాశం ఉండదని, ఇప్పుడు ఈ భారీ వర్షాలకు కొండ చరియలు విరిగి ప్రాణాలు కోల్పోవడం జరగదని కొంత మంది స్థానికులు వాపోతున్నారు. 8 నెలలు నిండి మరో నెల రోజుల్లో భూమిపై పడి ప్రపంచ చూసే చిన్నారి కళ్ళు తల్లి గర్భంలోనే మూసుకోనిపోవడం అత్యంత విషాధకరమైన సంఘటన. ఐదు నెలల వ్యవధిలో గాజువాక పారిశ్రామిక ప్రాంతంలో జరిగిన సంఘటనలు చూస్తే ముగ్గురు పిల్లల జీవితాలు బలి అయ్యాయి. నిండు గర్భిని ప్రాణాలు పోయాయి. ఎవరిది ఈ పాపం..ఇప్పటికైన సంబందిత అధికారులు నిర్లక్ష్యం విడనాడాలని, కాసుల కక్కుర్తి మానుకోవాలని,కొండల పై ఆవాసాలు ఏర్పాటు చేసుకుంటున్న వార్కి గట్టిగా హెచ్చరించాలని స్థానికులు కోరుతున్నారు.

# అట్టహాసంగా ఆలయ పాలకవర్గ ప్రమాణ స్వీకారం

కాకినాడ : శ్రీ బాలా త్రిపురసుందరి సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానం నూతన పాలకవర్గం ప్రమాణస్వీకారం సోమవారం ఆలయ ప్రాంగణంలో జరిగింది.

చైర్మన్ పెద్ది రత్నాజీ, సభ్యులతో కాకినాడ ఎంపీ వంగా గీత, ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి, అసిస్టెంట్ కమీషనర్ ప్రసాదు, కార్యనిర్వహణా ధికారి డి.నాగమల్లేశ్వర రావులు నూతన పాలకవర్గంతో ప్రమాణ స్వీకారం చేయించారు.

# అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు

## - ఉపముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్



శ్రీకాకుళం : అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించడమే ధ్యేయంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పనిచేస్తున్నారని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ధర్మాన క్రిష్ణ దాస్ అన్నారు. ప్రభుత్వం, ప్రతిపక్షం, అధికారయంత్రాంగం సమన్వయంతో కలిసి నడిస్తేనే సమగ్రమైన మంచి పాలన ప్రజలకు అందుతుందని అన్నారు. సోమవారం జలుమూరు మండలం శ్రీముఖలింగం, సారవకోట మండలాల్లో జరిగిన జగనన్న విద్యా కానుక పంపిణీ కార్యక్రమాల్లో ఉప ముఖ్యమంత్రి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీముఖలింగంలో ఆయన మాట్లాడుతూ పేదల పిల్లలకు ఇంగ్లీష్ మీడియం అమలు చేయాలని ప్రభుత్వం భావించిందని అన్నారు. దానికి కొంత మంది వ్యతిరేకంగా కోర్టుకు వెళ్లారని పేర్కొన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో 30 లక్షల మంది పేదలకు ఇళు ,, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ప్రభుత్వం సన్నాహాలు చేస్తుంటే దానిని కూడా కోర్టుల వరకు తీసుకువెళ్లారని తద్వారా ఆలస్యం జరుగుతుందని అన్నారు. పేద ప్రజల అవసరాల పట్ల సరైన దృష్టి ఉండాలని అన్నారు. గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా ప్రజల దగ్గరికే అనునిత్యం పరిపాలన అందుబాటులో ఉండేవిధంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సచివాలయ విధానం దేశం మొత్తానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. సారవకోటలో మాట్లాడుతూ ఒకప్పుడు తాను ఈ స్కూల్లోనే చదువుకున్నట్లు చెప్పారు. పార్టీలకు అతీతంగా ఎవరికి ఏమిటి అవసరమో సక్రమంగా గుర్తించి వారికి సంక్షేమ పథకాలను సమర్ధవంతంగా అందజేస్తున్నామని అన్నారు. పాఠశాలల ప్రారంభానికి ముందే విద్యార్థులకు విద్య కానుకలు ఇచ్చిన చరిత్ర ఎక్కడా లేనే లేదన్నారు. ఈ విద్యా కానుకను విద్యార్థులంతా సద్వినియోగం చేసుకుని విద్యలో రాణించాలని చెప్పారు. ఈ కార్యక్రమాల్లో టెక్కలి సబ్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ గనోర్, డిప్యూటీ డీఈఓ జి.పగడాలమ్మ, తహశీల్దారు రాజ్ మోహన్, ప్రత్యేక అధికారి నీలాద్రి, ఎంపీడీఓలు ఈశ్వరరావు, జి.శ్యామలకుమారి, తహశీల్దారు శ్రీనివాసరావు, స్థానికులు కూర్మినాయుడు, రామకృష్ , మండే రాంబాబు, ఎం .శ్యామలరావు, మాజీ వైస్ ఎంపీపీ టి .ధనలక్ష్మి, అల్లాడ పీఏసీఎస్ అధ్యక్షుడు లుక్కా లక్ష్మణరావు, స్కూలు అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు గుంటా సింహాచలం, తమ్మన్నగారి రమణ, ఐస్ రమణ, కె హరి ప్రసాద్, లాడి రమేష్, వాన గోపి తంగి మురళీకృష్ణ, ధర్మాన జగన్ తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబాలను ఆదుకోవాలి :ఎమ్మెల్సీ మాధవ్



ములగాడ: ఆదివారం రాత్రి వర్షం కారణంగా పారిశ్రామిక ప్రాంత 59వ వార్డ్ గణపతినగర్ కొండ ప్రాంతంలో కొండమీద మట్టిపెళ్లలు రేటైనింగ్ వాల్ ఇంటిమీద పడటంతో,8నెలల నిండు గర్భిణి,2సం.బాబు కు ప్రాణ నష్టం జరిగిన విషయం తెలిసిందే. విషయం తెలుసుకున్న ఉత్తరాంధ్ర శాసనమండలి సభ్యులు పి వి ఎన్ మాధవ్, వి శాఖ పార్లమెంటరీ అధ్యక్షులు మేడపాటి రవీందర్ రెడ్డి 59 వ వార్డు కార్పొరేటర్ అభ్యర్థి పాలిమేర హరిత,పాలిమేర శ్రీనివాసరావు, కొక్కిలిగడ్డ విజయబాబు, రాజ్ బజార్ శివాజీ ,కౌలూరు గురుమూర్తి ,స్థానిక నాయకులు మడక అప్పారావు, అర్జున్, స్థానిక యువకులు సోమవారం సంఘటన స్థలాన్ని సందర్శించి, మృతిని కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలియ జేశారు. అనంతరం మాధవ్ ములగాడ ఎంఆర్ఓ ఆఫీస్ కి వెళ్లి ఎమ్మార్వోని కలిసి గణపతి నగరం లో జరిగిన సంఘటనను వివరించి బాధిత కుటుంబాలకు న్యాయం జరిగేలా తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే ప్రభుత్వం తరఫున అన్ని విధాల ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. అలాగే అల్పపీడన ప్రభావంతో నిన్నటి నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు జలమయమైన ప్రాంతాలను అధికారులు తక్షణమే సహాయక చర్యలు చేపట్టాలని, రిహాబిలిటేషన్ సెంటర్ ఏర్పాటు చేసి తద్వారా బాధిత ప్రజలకు పునరావాసం కల్పించాలని కోరారు.

## బ్రాహ్మణులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలి

విజయనగరం : ఇతర సామాజిక వర్గాల మాదిరిగా బ్రాహ్మణులకూ సంక్షేమ పథకాలు అమలు చేయాలని గురజాడ బ్రాహ్మణ సమాఖ్య జిల్లా అధ్యక్షుడు డి.సత్యప్రసాద్ తెలిపారు. పార్టీలకతీతంగా ఈ సమాఖ్య ఏర్పడిందని తెలిపారు. విజయ నగరంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. బ్రాహ్మణు లంతా ఏకతాటిపైకి వచ్చి సంక్షేమం కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని పేర్కొన్నారు.

## ఎస్సీ వెల్ఫేర్ సొసైటీ ద్వారా చదువుకొనే అవకాశం విద్యార్థులకు కల్పించాలి



భీమునిపట్నం : బడుగు, బలహీన వర్గాల దళిత విద్యార్ధిని, విద్యార్థులకు కార్పొరేట్ పాఠశాలలో చదువుకునే అవకాశాన్ని రద్దు చేయడం చాలా హేయమైన చర్య అని భీమిలి నియోజకవర్గ కోర్ కమిటీ సభ్యులు, భీమిలి డివిజన్ అధ్యక్షులు గంటా నూకరాజు అన్నారు. సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల దళిత విద్యార్థిని, విద్యార్థులకు కార్పొరేట్ స్కూల్ లో చదువుకొనే విధంగా ఎస్.సి.వెల్ఫేర్ నుండి 25 శాతం సీట్లు కేటాయించి, ఇంతవరకు ప్రతీ ప్రభుత్వం అమలు చేసిందని, దీని ద్వారా పేద కుటుంబాలు ఉన్నతమైన చదువులు చదువుకొనే అవకాశం ఉండేదని, కానీ జగన్మోహన్ రెడ్డి మాత్రం ఈ పథకాన్ని రద్దుచేయడం చాలా అమానుషమని గంటా నూకరాజు అన్నారు.

వెల్ఫేర్ సొసైటీ ద్వారా చదువుకొనే అవకాశం విద్యార్థులకు కల్పించాలని, రద్దు చేసిన జీవో ను వెంటనే అమలు చేసి, పూర్తి అధికారాలు వెల్ఫేర్ వారికి కల్పించి పేద విద్యార్థులను ఆదుకోవాలని గంటా నూకరాజు డిమాండ్ చేశారు.

# శ్రామిక యూనియన్ బలోపేతానికి కృషి

## - భవిష్యత్తులో కార్మిక వ్యతిరేక చర్యలను అడ్డుకుంటాం

## - శ్రామిక్ యూనియన్ సంయుక్త ప్రధాన కార్యదర్శిగా పప్పల రామ్మోహనరావు




రైల్వే న్యూ కాలనీ: ఈస్ట్ కోస్ట్ రైల్వే లో ప్రధానమైన యూనియన్ గా గుర్తింపు ఉన్న ఈస్ట్ కోస్ట్ రైల్వే శ్రామిక్ యూనియన్ ప్రధాన కార్యదర్శి పీకే పత్సాహాని ఆహ్వానం మేరకు ఈస్ట్ కోస్ట్ రైల్వే శ్రామిక్ కాంగ్రెస్ మాజీ డివిజనల్ కోఆర్డినేటర్, రైల్ మాజ్దూర్ యూనియన్ డివిజనల్ సెక్రెటరీ అయిన పప్పల రామ్మోహనరావు సెప్టెంబర్30వ తేదీన వారి సమక్షంలో శ్రామిక్ యూనియన్ లో చేరడం జరిగినది. అదేవిధంగా ఈ నెల 5వ తారీఖున ఆయన తన అనుచరులు, వివిద అసోసియేషన్ నాయకులు శ్రామిక్ కాంగ్రెస్ నుంచి వచ్చిన వివిధ డివిజన్ స్థాయి నాయకులతో సహా భారీ సంఖ్యలో శ్రామిక్ యూనియన్ ఆఫీస్ కు చేరుకుని జోనల్ అధ్యక్షులు దామోదర రావు సమక్షంలో శ్రామిక్ యూనియన్ లో చేరడం జరిగినది. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మాట్లాడుతూ కామ్రేడ్ పతసాని నాయకత్వంలో కార్మిక పక్షాన చేస్తున్న పోరాటాలకు మద్దతు తెలుపుతూ శ్రామిక్ యూనియన్ లో భేషరుతుగా చేరడం జరిగిందని స్పష్టం చేశారు. సమావేశానికి అధ్యక్షత వహించిన దామోదరరావు మాట్లాడుతూ పీ ఆర్ ఎమ్ రావు నాయకత్వంలో యూనియన్ లో చేరిన వివిధ నాయకులకు, కార్మికులకు ఆహ్వానం తెలిపి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ చేరిక వలన యూనియన్ మరింత బలోపేతం అవుతుందని, భవిష్యత్తులో కార్మిక వ్యతిరేక చర్యలను అడ్డుకోవడానికి మరింత తోడ్పడుతుందని, కార్మిక ఉద్యమాలకు ఊపిరి పోస్తుందనీ కామ్రేడ్ బి. దామోదర రావు అన్నారు. కార్యక్రమంలో కార్మికనేత పీ.ఆర్.ఎమ్ రావు మాట్లాడుతూ ఈస్ట్ కోస్ట్ రైల్వే శ్రామిక్ యూనియన్ జోనల్ ప్రధాన కార్యదర్శి పీకే పతసాని

ఆకాంక్షల మేరకు, ఆయన ఆశయాలకు అనుగుణంగా పనిచేసి శ్రామిక యూనియన్ ను మరింత బలోపేతం చేస్తామని పేర్కొన్నారు. ఈస్ట్ కోస్ట్ శ్రామిక్ యూనియన్ జోనల్ సంయుక్త ప్రధాన కార్యదర్శిగా బాద్యతలు అప్పజెప్పిన జోనల్ ప్రధాన కార్యదర్శి పతసాని మరియు జోనల్ అధ్యక్షులు దీ. దామోదరరావు కి కృతజ్ఞతలు తెలియజేసారు. జోనల్ సంయుక్త ప్రధాన కార్యదర్శిగా తన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తానని, కార్మికులకు అండగా ఉంటానని, యూనియన్ పురోగతికి పాటుపడతానని ఈ సందర్భంగా పప్పల రామ్మోహనరావు తెలియజేసారు. ఈ సమావేశంలో, శ్రామిక్ యూనియన్ కేంద్ర నాయకులు, బ్రాంచ్ కార్యదర్శులు మరియు పీ ఆర్ ఎమ్ రావు అభిమానులు, మద్దతుదారులు, కార్యకర్తలు, కార్మికులు పాల్గొన్నారు.

## వర్షానికి ఇల్లు నేలమట్టం



భీమునిపట్నం : ఆదివారం కురిసిన వర్షానికి స్థానిక 22వవార్డు ఎగువపేటలో కదిరి నర్సయ్యమ్మ ఇల్లు నేలమట్ట మయింది. ఆదివారం భారీ వర్షం కురిసిన కారణంగా ప్రక్కనే ఉన్న వేరేగదిలో నర్సయ్యమ్మ కుటుంబం పడుకున్నారు. కాగా వర్షధాటికి ఇల్లు నేలమట్టమయింది. దాంతో నర్సయ్యమ్మ కుటుంబంను వైకాపా నాయకులు సచివాలయంలో తాక్కాలికంగా ఏర్పాటు చేశారు.

## గాంధీనగరంలో పూరిల్లు దగ్ధం



నాతవరం :గాంధీ నగరంలో పూరిల్లు దగ్ధ మైంది. గ్రామానికి చెందిన విప్పల సోమన్న దొరకి చెందిన పూరిల్లు అగ్నికి ఆహుతైంది. మంటలు వ్యాపిం చడంతో అగ్నిమాపక కేంద్రానికి ఫోన్ చేసినా ఎటువంటి స్పందన రాలేదని బాధితుడు దొర ఆవేదన వ్యక్తం చేశారు. మంటలు అదుపు కాకపోవడంతో పక్క గృహాలు కూడా స్వల్పంగా మంటలు అంటుకున్నాయి. ఈ ప్రమాదం దొర ఇంట్లో ఉన్న ధాన్యం, ఇతర ఫర్నిచర్, మంచాలు, వంటపాత్రలు, విలువైన వస్తువులు కాలి పోయాయి. తనకు న్యాయం చేయాలని సోమన్నదొర అధికారు లను కోరుతున్నాడు.

## తుఫాన్‌పై అప్రమత్తంగా ఉండాలి



గొలుగొండ : తుపాన్‌పై అప్రమత్తంగా ఉండాలని గొలుగొండ ఇన్‌చార్జ్ ఎంపిడిఒ ఎం.రామచంద్రరావు అన్నారు. సోమవారం కలెక్టర్ ఆదేశాల మేరకు తుపాన్‌పై గొలుగొండ ఇన్‌చార్జ్ ఎంపిడిఒ ఎం.రామచంద్రరావు ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులతో సమావేశమయ్యారు. తుఫాన్‌లో పాటించవలసిన జాగ్రత్తలు తీసుకోవాలని, అలాగే సానిటేషన్‌పై సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



**విశాఖ సౌత్ మైనారిటీ ప్రెసిడెంట్ మహమ్మద్ ముజేబేఖాన్, సిటీ బీసీ సెల్ సెక్రెటరీ వెంకటరావు, విశాఖ దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ ను ఎమ్మెల్యే కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛము, శాలువాతో సన్మానించారు.**

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి




సచివాలయాన్ని సందర్శించిన రూరల్ సిఐ, ఎస్సైలు

గొలుగొండ : సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని నర్సీపట్నం రూరల్ సిఐ కె.అప్పల నాయుడు అన్నారు. సోమవారం గొలుగొండ మండలం పాతమల్లంపేట గ్రామ సచి వాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా సిఐ అప్పలనాయుడు మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల అందరూ అప్రమత్తంగా ఉండా లన్నారు. ప్రస్తుతం ఆన్‌లైన్ మోసాలు ఎక్కువగా జరుగుతున్నాయని, దీనిపై అందరూ జాగ్రత్తగా ఉండాలన్నారు. గ్రామాల్లో నాటుసారా తయారీ, విక్రయాలపై పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.

ఇసుక అక్రమ రవాణా చేస్తే చర్యలు తప్పవన్నారు. ఈ కార్య క్రమంలో గొలుగొండ ఎస్సై నారాయణరావు, మండల వ్యవసాయశాఖ అడ్వయిజరీ కమిటీ చైర్మన్ లెక్కల సత్యనారాయణ పాల్గొన్నారు.

# జగనన్న విద్యాకానుకలు పంపిణీ చేసిన మంత్రి అవంతి




మధురవాడ : రాష్ట్ర వ్యాప్తంగా 43 లక్షల మంది విద్యార్థులకు రూ.650 కోట్ల విలువైన జగనన్న విద్యా కానుక కిట్లులు ప్రభుత్వం అందజేస్తోంది.

ప్రభుత్వ పాఠశాలల్లో చదువు తున్న ఒక్కో విద్యార్థికి 3 జతల యూనిఫాం, ఒక జత బూట్లు, రెండు జతల సాక్సులు, బెల్టు, పాఠ్య పుస్తకాలు ఇస్తోంది. ఈ సందర్భంగా రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి అవంతి స్కూల్ విద్యార్థుల కోసం జగనన్న విద్యాకానుకను సోమవారం మహా విశాఖ 6 వ వార్డ్ పరిధి చంద్రంపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పంపిణీ చేశారు. అనంతరం పాఠశాలను సందర్శించి సమస్యలు అడిగి తెలుసుకొని సత్వరమే పరిష్కరిం చాలని అధికారులకు పలు సూచనలు చేశారు.

ఈ కార్యక్రమంలో 6వ వార్డు వైసిపి అభ్యర్థి డాక్టర్ ప్రియాంక, శ్రావణ్, ముత్తంశెట్టి మహేష్, డిప్యూటీ డి.ఇ.ఒ. ప్రేమ్ కుమార్, యస్.యస్.ఎ. డిఇ నర్సింహరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు యమ్. రాజబాబు, జయప్రద, పి.యమ్.సి చైర్మన్ మరుపిల్లి శ్రీనివాస్, కో ఆప్షన్ సభ్యులు పిళ్లా సూరిబాబు, రాజశేఖర్, సభ్యులు కిల్లాన పోలినాయుడు, ఇయ్యపు ఎర్రినాయుడు, సొండి శ్రావణి, యమ్.స్వప్న, 5వ వార్డు వైసిపి అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్ పోతిన హనుమంతరావు, 6,7 వార్డుల వైసిపి అధ్యక్షులు బొట్ట అప్పలరాజు, పోతిన శ్రీనువాసరావు, కుడితి రామారావు, పిళ్లా కృష్ణమూర్తి పాత్రుడు, వాండ్రాసి రవి కుమార్, పోతిన శివ, పిళ్లా సత్యనారాయణ, పోతిన ఎల్లాజీ, పిళ్లా రమణబాబు, పోతిన సురేష్, అల్లాడ లింగేశ్వరరావు, జగుపిల్లి నరేష్, పోతిన రాంబాబు, పిళ్లా అప్పన్న, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# మంగమారిపేట, పెదజాలారిపేటలను సందర్శించిన మంత్రి ముత్తంశెట్టి





విశాఖపట్నం : జిల్లాలోని భీమిలీ మండలం మంగమారి పేట, విశాఖ తూర్పు నియోజకవర్గ జాలరి పేటలో తుఫాను కారణంగా సముద్రం ముందుకు రావడంతో మంత్రి అవంతి శ్రీనివాసరావు మత్స్య కార గ్రామాన్ని సందర్శించి మత్స్యకారులకు జాగ్రత్తలు సూచించారు. తుఫాను తీరం దాటే సమయంలో తీవ్రత ఎక్కువగా ఉంటుందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎప్పటికప్పుడు వాయుగుండం స్థితిని పర్యవేక్షిస్తూ. జిల్లా యంత్రాంగం తెలియచేయాలని. అలాగే మత్య కారులు వేటకు వెళ్ళొదని. తీరప్రాంత ప్రజలు మరింత అప్రమత్తంగా ఉంది.. తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మత్యశాఖ ఆర్.జె.డి.ఫణికుమార్, ఆర్.డి.ఒ.కె.పెంచల కిషోర్, తాహసీల్దార్ లు ఈశ్వరరావు, జ్ఞానవేణి, తదితరులు పాల్గొనారు.



# పాత నగరం అభివృద్ధికి సంపూర్ణ మద్ధతు అందించండి

- రాష్ట్ర మంత్రులను కోరిన దక్షిణ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్



*విశాఖ కలెక్టరేట్ సమావేశ మందిరంలో విశాఖ రివ్యూ మీటింగ్ లో రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి కురసాల కన్నబాబుని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో ఘనంగా సన్మానించిన విశాఖ దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్.*

విశాఖ సిటీ: ప్రాచీన చరిత్ర కలిగిన విశాఖ పాత నగరాన్ని (వన్ టౌన్ ప్రాంతం) అభివృద్ధికి తమ సంపూర్ణ మద్దతు అందించాలని రాష్ట్ర మంత్రులకు, జిల్లా అధికారులకు దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ కోరారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ జగనన్న విద్యాకానుక విజయోత్సవ బైక్ ర్యాలీలో పాల్గొన్న వైస్సార్సీపీ నాయకులకు, కార్యకర్తలకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. మరియు ఇంచార్జి మినిస్టర్ దేవాదాయ శాఖ మంత్రివర్యులు కలెక్టరేట్ లో జరగబోవు రివ్యూ మీటింగ్ లో విశాఖ దక్షిణం పాత నగరం కాబట్టి అభివృద్ధి లో భాగంగా శ్రీ సత్యన్నారాయణ స్వామి వారి టెంపుల్ ఫూట్ రోడ్ పూర్తిస్థాయిలో చేయాలని, హిందూ దేవాలయం పోర్ట్ వెంకటేశ్వర స్వామి, ముస్లింల దర్గాహ్, క్రిస్టియన్స్ కొండ గుడి అభివృద్ధి పనులు చేపట్టుటకు సమస్యలు మినిస్టర్స్ వారి దృష్టికి తీసుకుని వెళ్తామని ఈ సందర్భంగా తెలియజేసారు. మరి ముఖ్యంగా అంగటి దిబ్బ, వెంకటేశ్వర మెట్ట, గోదారి గోతులు, రంగిరీజు వీధి, పుతివారిమాన్యం, సీతా రామ స్వామి వంటి దేవాదాయ ధర్మాదాయ శాఖా సమస్య వలన పట్టాలు లేని వారికి పట్టాలు మంజూరు కొరకు క్వీన్ మేరీ హై స్కూల్ పునరుద్ధరణ పనులు చేయుటకు మంత్రులను కోరుతానని ఈ సందర్భంగా తెలియజేసారు.

# చిన్నారులు ఉన్నత చదువులు చదవాలి

- చదువుకోడానికి పేదరికం అడ్డంకి కాకూడదు
- నాడు- నేడు తర్వాత ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మారాయి
- విద్యార్థులకు జగనన్న విద్యా కానుక కిట్లను అందజేసిన కె.కె.రాజు



కంచరపాలెం : చిన్నారులు బాల్య దశ నుండే క్రమశిక్షణతో ఉన్నత చదువులు చదివి భావి భారత పౌరులుగా ఎదగాలని విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కేకే రాజు ఆశాభావం వ్యక్తం చేశారు.

విశాఖ ఉత్తర నియోజకవర్గం 54వార్డు ఐ టి ఐ జంక్షన్,కప్పరాడ హై స్కూల్లో జగనన్న విద్యా కానుక కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె రాజు పాల్గొని వారి చేతులు మీదుగా విద్యార్థులుకు జగనన్న విద్యా కానుక కిట్లును అందజేశారు. ఈ సందర్భంగా కె.కె రాజు మాట్లాడుతూ ప్రతి ఒక్క చిన్నారులు చదుకోవలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డి అమ్మఒడి,నాడు నేడు,గోరుముద్ద,ఇప్పుడు జగనన్న విద్యా కానుక అను సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టారని అన్నారు.

ఉన్నత చదువులు చదవాలనే చిన్నారుల లక్ష్యానికి పేదరికం అడ్డు కాకూడదని సీఎం జగన్ మోహన్ రెడ్డి ఉన్నత విద్య పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని తెలియజేశారు. నాడు నేడు తర్వాత ప్రభుత్వ పాఠశాలలు ఇప్పుడు చూస్తే ప్రతి ఒక్క తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని అనుకుంటున్నారని అన్నారు. సీఎం జగన్మోహన్ రెడ్డి తన సంక్షేమ పాలనతో దేశంలోనే ఆంధ్రరాష్ట్ర ముఖ్యమంత్రి అంటే ఒక ప్రత్యేకమైన గుర్తింపు తీసుకువచ్చారని అన్నారు ఈ కార్యక్రమంలో 54వార్డు అభ్యర్థి,54వార్డు అధ్యక్షులు,మరియు నీలి రవి,చిరంజీవి, రవణమ్మ, ప్రసాద్, వసంతలఅప్పారావు,శివ,దిలీప్,బాల, తదితరులు పాల్గొన్నారు.

# లోతట్టు ప్రాంతాలను పరిశీలించిన జివియంసి కమిషనర్



విశాఖపట్నం : తుఫాను ప్రభావం వలన మునిగిన పలు లోతట్టు ప్రాంతాలను పరిశీలించిన జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ జి. సృజన. సోమవారం, ఆమె 2, 3, 4, 5 జోన్ల లోని చావులమదుం, ఎర్రగడ్డ, షీలానగర్, గురుద్వారా జంక్షన్ తదితర ప్రాంతాలను పరిశీలించి అవసరం ఉన్నచోట యుద్ధ ప్రాతిపదికన మోటారులను ఉపయోగించి నీరు నిల్వలేకుండా చేసి ప్రజలకు అసౌకర్యం కలగకుండా చేయాలని అధికారులను ఆదేశించారు.

ముందుగా చావులమదుం వద్ద నీరు నిల్వలేకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం నాల్గవ జోన్ లోని ఎర్రగడ్డను పరిశీలించి గడ్డలోని చెత్తను తొలగించి నీరు సముద్రంలోకి వెళ్ళే మార్గంను పోర్టు అధికారులతో సంప్రదించి తగుచర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అయిదవ జోన్ లోని షీలానగర్ వద్ద హరిజన జగ్గయ్యపాలెం ముంపునకు గురియైనందున యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని, ముంపుకు కారణమైన కల్వర్టును తాత్కాలికంగా తొలగించి, హైవేపైకి నీరు చేరకుండా, శాస్వత ప్రతిపాదనలను సిద్ధం చేయాలని పర్యవేక్షక ఇంజనీరులను ఆదేశించారు. గురుద్వారా జంక్షన్ వద్ద ఈపీడీసీఎల్ చేపడుతున్న భూగర్భ కేబుల్ పనులలో భాగంగా కల్వర్టు కింద ఉన్న ఇసుక బస్తాల వలన నీరు హైవేపైకి చేరినందువల్ల వెంటనే ఇసుక బస్తాలను తొలగించి నీరు పోయే ఏర్పాటు చేయాలని, భూగర్భ కేబుల్ గుత్తేదారునికి జరిమానా విధించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో జోనల్ కమిషనర్లు శ్రీనివాస రావు, బి. సన్యాసినాయుడు, పి. సింహాచలం, శ్రీధర్, చీఫ్ మెడికల్ ఆఫీసర్ డా. కె.ఎస్.ఎల్.జి. శాస్త్రి, పర్యవేక్షక ఇంజనీర్లు గణేష్ బాబు, శ్యాంసన్ రాజు, ఏ.ఎమ్.హెచ్.వో జయరాం, ఏ.సి.పి.లు అమ్మాజీ, హరిబాబు, కార్యనిర్వాహక ఇంజనీర్లు, శానిటరీ సూపర్వైజర్లు, శానిటరీ ఇన్స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.







# విద్యార్థులకు జగనన్న విద్యా కానుక కిట్లను అందజేసిన కె.కె.రాజు



అక్కయ్యపాలెం : విశాఖ ఉత్తర నియోజక వర్గం 44వార్డు ఎంటీసీ పాలెం ఉర్దూ హై స్కూల్లో జగనన్న విద్యా కానుక కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె రాజు పాల్గొని వారి చేతులు మీదుగా విద్యార్థులుకు జగనన్న విద్యా కానుక కిట్లును అందజేశారు.

ఈ సందర్భంగా కె.కె రాజు మాట్లాడుతు వై.యస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం విద్యా రంగానికి అధిక ప్రాధాన్యమిస్తుందని జగనన్న విద్యా కానుక పిల్లల భవిష్యత్ కు బంగారు కానుక అని అలాగే జగనన్న విద్యా కానుక పథకం ద్వారా విద్యార్థులకు 8రకాల నాణ్యమైన వస్తువులు అందిస్తున్నారని అన్నారు.

ఈ కార్య క్రమంలో మాజీ కార్పొరేటర్ బానాల శ్రీను,అనిల్ కుమార్ రాజు, నీలి రవి,హాబీబ్, ప్రధాన ఉపాధ్యాయులు, పి.గోపి.గోపి, రామారావు, బసీర్,యం.లక్ష్మీ మరియు 44వార్డు నాయ కులు తదితరులు పాల్గొన్నారు.

# వెంకయ్యనాయుడికి కోవిడ్ నెగిటివ్

దిల్లీ: ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు కరోనా నుంచి కోలుకున్నారు. ఎయిమ్స్ వైద్యుల బృందం సోమవారం ఆయనకు వైద్యపరీక్షలు నిర్వహించగా.. కొవిడ్ నెగటివ్ వచ్చినట్లు ఉపరాష్ట్రపతి కార్యాలయం ఓ ప్రకటనలో తెలిపింది. వెంకయ్యనాయుడు ఆరోగ్యంగా ఉన్నారని, త్వరలోనే ఆయన రోజువారీ కార్యక్రమాల్లో పాల్గొంటారని వెల్లడించింది. ఈ సందర్భంగా తాను త్వరగా కోలుకోవాలని ప్రార్థించిన వారందరికీ వెంకయ్యనాయుడు ట్విటర్ వేదికగా కృతజ్ఞతలు తెలిపారు.

కరోనా సంక్రమణ అనంతరం వైద్యుల సూచన మేరకు నా స్వీయనిర్బంధ కాలం పూర్తయింది. ఈ రోజు ఎయిమ్స్ బృందం నిర్వహించిన పరీక్షల్లో నెగటివ్ ఫలితం వచ్చింది. ప్రస్తుతం నేను పూర్తి ఆరోగ్యంగా ఉన్నాను. అయినప్పటికీ వైద్యులు సూచించిన జాగ్రత్తలు మరికొంతకాలం కొనసాగించడం మంచిదని భావిస్తున్నా. స్వీయనిర్బంధంలో ఉన్న సమయంలో ఎంతో మంది నా ఆరోగ్య పరిస్థితి గురించి ఉత్తరాలు, మెయిల్స్, మెసేజ్ల ద్వారా వాకబు చేశారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com